## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151






JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 240 | శనివారం, మార్చి 29, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


## ఎట్టకేలకు ముగిసిన ఓబుళాపురం మైనింగ్ కేసు విచారణ

**2009లో ఓఎంసీ కేసు నమోదు**

**సుదీర్ఘకాలం పాటు విచారణ జరిపిన సీబీఐ**

**మే 6న తీర్పు వెలువరించనున్న సీబీఐ కోర్టు**

అప్పట్లో సంచలనం సృష్టించిన ఓబుళాపురం మైనింగ్ కేసులో విచారణ ఎట్టకేలకు ముగిసింది. 2009 డిసెంబరు 7న సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ కేసులో సీబీఐ కోర్టు మే 6న తీర్పు వెలువరించనుంది. ఓఎంసీ కేసులో గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వీడీ రాజగోపాల్, అలీ ఖాన్, బి.కృపానందం నిందితులుగా ఉన్నారు. ఈ వ్యవహారంలో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి కూడా ఆరోపణలు ఎదుర్కొన్నప్పటికీ, ఆమెపై ఉన్న కేసును 2022లో హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసుకు సంబంధించి సీబీఐ 219 మంది సాక్షులను విచారించింది. 3,337 డాక్యుమెంట్లను పరిగణనలోకి తీసుకుంది. 2011 డిసెంబరులో సీబీఐ మొదటి చార్జిషీట్ దాఖలు చేసింది. 9 మంది నిందితులపై 4 చార్జిషీట్లు నమోదు చేసింది. లింగారెడ్డి అనే నిందితుడు కేసు విచారణలో ఉండగా మరణించాడు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్



## భారీ భూకంపం ధాటికి మయన్మార్‌లో 25మంది మృతి



**మయన్మార్, థాయిలాండ్‌లో భారీ భూకంపం**

- రిక్టర్ స్కేలుపై 7.7 తీవ్రత నమోదు
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- అంతర్జాతీయ సాయం కోరిన మయన్మార్ సైనిక ప్రభుత్వం
- థాయిలాండ్ లో హెల్ప్ లైన్ ఏర్పాటు చేసిన భారత ఎంబసీ

మయన్మార్ దేశం ఇవాళ భారీ భూకంపం దాటికి విలవిల్లాడింది. రిక్టర్ స్కేలుపై ఈ భూకంపం తీవ్రత గరిష్ఠంగా 7.7గా నమోదైంది. భూకంపం ధాటికి మయన్మార్ లో 25 మంది మృతి చెందారు. భారీ భవనాలు నేలమట్టం కాగా, శిథిలాల కింద కొందరు చిక్కుకుని ఉంటారని భావిస్తున్నారు. పలువురికి గాయాలయ్యాయి. అటు, మయన్మార్ రాజధాని నేపిడాలో ఎమర్జెన్సీ ప్రకటించారు. భూ ప్రకంకపనల ప్రభావంతో మాండలే నగరంలో ఐకానిక్ వంతెన కూడా కూలిపోయింది. దేశంలో పలు చోట్ల ఎత్తయిన

(మిగతా 2వ పేజీలో)

## బ్రిటీష్‌వాళ్లు ఒక్క ఇంగ్లీష్‌ని మాత్రమే వదిలేసి... అంతా తీసుకుపోయారు: చంద్రబాబు

- యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందన్న చంద్రబాబు
- కమ్యూనికేషన్ రంగంలో ప్రైవేట్ సంస్థల ఎంట్రీ గేమ్ ఛేంజర్ అని వ్యాఖ్య
- అందరం కలిసి కృషి చేస్తే ఇండియా నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటుందన్న బాబు



కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2014లో ప్రపంచంలో పదో ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ ఇప్పుడు ఐదో స్థానానికి చేరుకుందని చెప్పారు. యావత్ ప్రపంచం ఇప్పుడు భారత్ వైపే చూస్తోందని అన్నారు. మద్రాస్ ఐఐటీలో నిర్వహించిన 'ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ 2025' కార్యక్రమానికి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాలలో నెంబర్ వన్ గా ఉందని చంద్రబాబు కితాబునిచ్చారు. ఎన్నో రకాల ఆన్ లైన్ కోర్సులు కూడా అందిస్తోందని చెప్పారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ లలో 80 శాతం సక్సెస్ అవుతున్నాయని తెలిపారు. స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాన్ని అందుకుందని చెప్పారు. మద్రాస్ ఐఐటీలో 35 నుంచి 40 శాతం మంది తెలుగు విద్యార్థులే ఉన్నారని అన్నారు.

**ఐఐటీలను స్థాపించడం దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు అని చెప్పారు.**

1991లో తీసుకొచ్చిన సంస్కరణలతో భారత్ అభివృద్ధి బాట పట్టిందని చంద్రబాబు అన్నారు. అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు చేపట్టిందని... ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో

(మిగతా 2వ పేజీలో)

## అక్కడ 400 ఎకరాల భూమిని అమ్మడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా: కేటీఆర్

- సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనను తప్పుబట్టిన కేటీఆర్
- విశ్వవిద్యాలయ ప్రాంగణంలో వృక్ష, జంతు జాతుల ఉనికిని గుర్తు చేసిన కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతి వినాశనానికి పాల్పడుతోందని విమర్శ
- వెంటనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్



కంచే-గచ్చిబౌలిలో 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్మేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, దీన్ని తాను వ్యతిరేకిస్తున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన నిరసనను వ్యక్తం చేశారు. ఈ భూమిని అమ్మడం ద్వారా పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటనను కేటీఆర్ తప్పుబట్టారు. ఆ భూమిలో ఎటువంటి జంతువులు లేవని సీఎం చేసిన ప్రకటన వాస్తవం కాదని ఆయన అన్నారు. “హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయూ) ప్రాంగణంలో 700లకు పైగా పుష్ప వృక్ష జాతులు, అనేక రకాల ప్రాణులు,

(మిగతా 2వ పేజీలో)



## జస్టిస్ యశ్వంత్‌కు ఏ పనీ ఇవ్వొద్దు ::: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: అవినీతి ఆరోపణలతో చిక్కుల్లో పడ్డ ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయడానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాసేపటికి సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మ కేవలం బదిలీపై మాత్రమే అలహాబాద్ హైకోర్టుకు వస్తున్నారని, ఆయనకు ప్రస్తుతానికి

(మిగతా 2వ పేజీలో)

## విద్యమంత్రి లోకేశ చొరవతో 'నో బ్యాగ్ డే'

- ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే'
- వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు
- 1 నుంచి 10 తరగతుల విద్యార్థులకు వర్తింపు
- విద్యార్థులపై పాఠశాల విద్య భారం తగ్గించడమే లక్ష్యం
- నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యార్థులపై పాఠశాల విద్య భారాన్ని తగ్గించేందుకు, వారిలో నైపుణ్యాలను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త విధానాన్ని అమలు చేయనుంది. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ 'నో బ్యాగ్ డే' అనే వినూత్న కార్యక్రమాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. బడి అంటే బరువైన పుస్తకాలతో నిండిన బ్యాగులు, పరీక్షల భయం అనే ముద్రను చెరిపేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని విద్యార్థులకు చదువును మరింత ఆనందదాయకంగా మార్చేందుకు, నైపుణ్యాలను వెలికితీసేందుకు 'నో బ్యాగ్ డే' కార్యక్రమాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 1 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే' నిర్వహించనున్నారు. పుస్తకాల భారం తగ్గించి ఆటపాటలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. 'నో బ్యాగ్ డే' రోజున

(మిగతా 2వ పేజీలో)

# జస్టిస్ యశ్వంత్‌కు ఏ పనీ ఇవ్వొద్దు



ఏ విధమైన జ్యుడిషియల్ వర్క్ అప్పచెప్పవద్దని సీజేఐ సంజీవ్ ఖన్నా కోరారు. ఈ మేరకు అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం జస్టిస్ యశ్వంత్ పై విచారణ పెండింగ్ లో ఉన్న క్రమంలోనే ఆయనకు ఏ పనీ అప్పచెప్పవద్దని సీజేఐ సూచించారు. అంతకుముందు ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కూడా ఈ తరహా ఆదేశాలనే జారీ చేశారు సీజేఐ.

**కేంద్రానికి సిఫార్సు.. గ్రీన్ సిగ్నల్**

జస్టిస్ యశ్వంత్ వర్మ బదిలీ అంశానికి సంబంధించి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసే క్రమంలో కేంద్రానికి ప్రతిపాదన పంపింది సీజేఐ నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం. దీనికి ఈరోజు(శుక్రవారం) గ్రీన్ సిగ్నల్ లభించడంతో యశ్వంత్ వర్మ.. అలహాబాద్ హైకోర్టుకు వెళ్లనున్నారు. 2021లో అలహాబాద్ హైకోర్టు నుంచి బదిలీపై ఢిల్లీ హైకోర్టుకు వచ్చిన యశ్వంత్ మళ్లీ అక్కడికే వెళ్లనున్నారు.

**ఆరు రాష్ట్రాల బార్ అసోసియేన్స్ తో సీజేఐ భేటీ**

అయితే యశ్వంత్ వర్మ సచ్ఛీలురుగా బయటకొచ్చేవరకూ అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయొద్దంటూ అక్కడ బార్ అసోసియేషన్ తో పలు రాష్ట్రాల బార్ అసోయేషన్స్ కూడా కోరాయి. గుజరాత్ హైకోర్టు బార్ అసోసియేషన్, కేరళ హైకోర్టు బార్ అసోసియేషన్, కర్ణాటక హైకోర్టు బార్ అసోసియేషన్, లక్నో బార్ అసోసియేషన్స్ డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై సీజేఐ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే పలు బార్ అసోసియేషన్ హెడ్స్ తో సీజేఐ సంజీవ్ ఖన్నా నిన్న(గురువారం)ఢిల్లీలో సమావేశమయ్యారు. ప్రస్తుతానికి జస్టిస్ యశ్వంత్ బదిలీని నిలుపుదల చేయాలని సదరు బార్ అసోసియేషన్స్ కోరిన తరుణంలో వారితో సీజేఐ భేటీ అయ్యారు. ఆయా రాష్ట్రాల బార్ అసోసియేషన్ అధ్యక్షులతో సీజేఐ సమావేశమై వారితో చర్చించారు. వారి డిమాండ్ ను పరిగణలోకి తీసుకుంటామని సీజేఐ సంజీవ్ ఖన్నా హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

**ఇంట్లో నోట్ల కట్టలు..!**

కాగా, ఇటీవల జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సమయంలో భారీగా నోట్ల కట్టలు బయటపడ్డాయి. దాని విలువ సుమారు రూ. 15 కోట్లు ఉంటుందని అంచనాలు కూడా వేశారు. ఒక న్యాయమూర్తి వద్ద అంత డబ్బు ఎలా వచ్చిందంటూ చర్చ మొదలైంది. అదే సమయంలో ఇది కచ్చితంగా అవినీతి చేసే కూడపెట్టిందని వాదన బలంగా వినిపించింది. ఈ క్రమంలోనే ఆరు రాష్ట్రాలకు చెందిన బార్ అసోసియేషన్ అధ్యక్షులతో సీజేఐ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జస్టిస్ యశ్వంత్ వర్మ బదిలీని కొన్నాళ్లపాటు నిలుపుదల చేయడమే సమంజసమా?, బదిలీ చేసి అక్కడ జ్యుడిషియల్ వ్యవహారాలు అప్పగించకుండా ఉండేలా చేయడమే కరెక్టా అనే కోణంలో వీరు చర్చించినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగానే జస్టిస్ యశ్వంత్ పై విచారణ పూర్తయ్యేవరకూ ఎటువంటి బాధ్యతలు కేటాయించవద్దని అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సూచించినట్లు సమాచారం.

# బేస్‌మెంట్ పూర్తయితే వెంటనే రూ. 1,00,000

## ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి..

## ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశంలో మంత్రులు,

## ఎమ్మెల్యేలతో సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్లను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన గ్రామాల్లో.. ఇళ్ల గ్రౌండింగ్ పనులు వేగవంతం చేయాలని రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 516 గ్రామా ల్లో ఒకేసారి మంజూరు చేసిన ఇళ్లను వెంటనే పనులు ప్రారంభించాలని, ఇదివరకే ఒకవేళ నిర్మాణాలు ప్రారంభించి..బేస్‌మెంట్ వరకు పూర్తయిన వారికి రూ.లక్ష తక్షణమే ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన సహచర మంత్రులు సీతక్క, కొండా సురేఖలతోపాటు సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో కలిసి సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రభుత్వానికి ప్రాధాన్యత అంశమని, దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం నాలుగు విడతల్లో డబ్బు చెల్లిస్తుందని, మొదటి విడతలో బేస్‌మెంట్ లెవల్ పూర్తయిన తర్వాత రూ.లక్ష, ఇస్తుందని ఆ వివరాలను వెంటనే పంపించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఇళ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇప్పటి వరకు కేటాయించని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని చెప్పారు. నిర్మాణం పూర్తికాక, కేవ లం గోడలు నిర్మించి కాంట్రాక్టర్ వెళ్లిపోతే. అలాంటి ఇళ్లను లబ్ధిదారులే నిర్మించునేలా అవసరమైన ఆర్థిక సహాయం ప్రభుత్వం చేస్తుందని మంత్రి చెప్పారు.

**తాగునీటి సమస్య లేకుండా...**

వేసవిలో ఏ గ్రామంలో లేదా పట్టణాల్లోగాని తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని, ప్రజలు తాగునీరు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలని సలహా ఇచ్చారు. నీటికొరత ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్ పంప్‌లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సూచించారు.

**జూన్‌లోగా వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పూర్తి**

వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి..జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి, ఆ తర్వాత శాశ్వత పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలన్నారు. మునిసిపల్ కమిషనర్, డైరెక్టర్ శ్రీదేవి అక్కడ పర్యటించాలని మంత్రి సూచించారు. డంపింగ్ యార్డుకు 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, యశస్వినిరెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్రనాయక్, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవ రాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఉన్నతాధికారులు దానకిశోర్, హరిచందన, కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది తర్వాత ఏఐ సిటీకి శంకుస్థాపన

**పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడి**

**క్లియర్‌టెల్లిజెన్స్ ఇండియా డెలివరీ అండ్ ఆపరేషన్స్ సెంటర్ ప్రారంభం**

హైదరాబాద్: ఉగాది తర్వాత ఏఐ సిటీ నిర్మాణానికి మహేశ్వరంలో భూమిపూజ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు చెప్పా రు. మాదాపూర్‌లోని ఐటీసీ కోహినూర్‌లో శుక్రవారం క్లియర్‌టెల్లిజెన్స్ ఇండియా డెలివరీ అండ్ ఆపరేషన్స్ కేంద్రాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భావితరాల అవసరాలకు అనుగుణంగా, సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీలోనే 200 ఎకరాల్లో ఏఐ సిటీని నిర్మిస్తున్నట్లు వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ సిటీ నిర్మితం అవుతుందని.. ఈ సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే టెక్ దిగ్గజ సంస్థలు ఆసక్తి వ్యక్తం చేశాయని మంత్రి తెలిపారు. ఏఐ, డేటా ఇంజనీరింగ్, బిజినెస్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ సొల్యూషన్స్ తదితర రంగాల్లో సేవలు అందించే క్లియర్ టెల్లిజెన్స్ సంస్థ తమ భారత శాఖను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడంపై శ్రీధర్‌బాబు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో క్లియర్ టెల్లిజెన్స్ సీఈఓ ఓవెన్ ఫ్రివోడ్, మేనేజింగ్ పార్ట్‌నర్ అనిల్ భరాడ్వా, డైరెక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.




# జేఈఈ మెయిన్స్ తేదీల్లో మార్పులు?

## ఏప్రిల్ 2 నుంచి జరగాల్సిన పరీక్ష..

## అదే రోజు సీబీఎస్ఈ పరీక్ష

## రెండూ ఎలా రాస్తామంటున్న విద్యార్థులు



హైదరాబాద్: జేఈఈ మెయిన్స్%-%2 పరీక్ష తేదీలు మారే అవకాశం కన్పిస్తోంది. దీనిపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్ణయం వెల్లడించాల్సి ఉంది. వాస్తవానికి ఏప్రిల్ 2, 3, 4, 7, 8 తేదీల్లో రెండో విడత జేఈఈ మెయిన్స్ జరగాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన అడ్మిట్ కార్డులను శనివారం విడుదల చేస్తామని ఎన్‌టీఏ ప్రకటించింది. అయితే ఇదే రోజు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) పరీక్ష ఉంటుంది. సీబీఎస్ఈ ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించింది. దీని ప్రకారం ఏప్రిల్ 2న లాంగ్వేజెస్, 3న హోం సైన్స్, 4న ఫిజియాలజీ ఉంటుంది. సీబీఎస్ఈ పరీక్ష ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు కొనసాగుతుంది. జేఈఈ మెయిన్స్ పరీక్ష ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మరో షిఫ్ట్ సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు ఉంటుంది. దీంతో సీబీఎస్ఈ పరీక్ష రాసే విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌కు హాజరయ్యే అవకాశం లేకుండా పోతుంది. లేదా మెయిన్స్ రాసే విద్యార్థులు సీబీఎస్ఈ పరీక్షను వదిలేయాల్సి ఉంటుంది. పలువురు విద్యార్థులు ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో శుక్రవారం ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వ అధికారులు టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పరీక్ష మార్పు లేదా ప్రత్యామ్నాయాలపై నిర్ణయం ప్రకటించాలని కేంద్రం ఎన్‌టీఏకి సూచించింది.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

ఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. అదనపు 2 శాతం డీఏ పెంపునకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.దీంతో ప్రస్తుతం ఉన్న డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) 53 శాతం నుంచి 55 శాతానికి పెరిగినట్లైంది. రెండు శాతం డీఏ పెంపు ద్వారా 48.56 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 66.55 లక్షల మంది పెన్షనర్లకు లాభం చేకూరనుంది. తాజా కేబినెట్ నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంపై రూ.6వేల 614 కోట్ల భారం పడనుండగా.. పెరిగిన డీఏ జనవరి 2025 నుంచి అమల్లోకి రానుంది.

**రైతులపై భారం తగ్గించేందుకు**

రైతులపై భారం తగ్గించేందుకు పోషక ఆధారిత ఎరువులపై సబ్సిడీ ఇస్తున్న కేంద్రం ఇస్తుంది. అయితే, ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పోషక ఆధారిత పీఅండ్‌కే ఎరువులకు సబ్సిడీ (రూ. 37,216 కోట్లు) మంజూరు చేసింది. న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ పథకం కింద 28 రకాల పోషక ఆధారిత ఎరువుల గరిష్ట చిల్లర ధరను తయారీదారులు/దిగుమతిదారులు తగినంత స్థాయిలో నిర్ణయించేందుకు అనుమతి ఇచ్చింది. కోవిడ్ సంవత్సరాల నుండి, అంతర్జాతీయ మార్కెట్‌లో అధిక స్థాయికి డీఏపీ ధరలు పెరిగాయి. తాజాగా, కేబినెట్‌లో రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు, ధరల అస్థిరత ప్రభావాన్ని తగ్గించేందుకు డీఏపీ గరిష్ట చిల్లర ధర 50 కిలోల బ్యాగ్‌కు రూ.1,350 కు పరిమితం చేసింది.

# విద్యమంత్రి లోకేశ్ చొరవతో 'నో బ్యాగ్ డే'

విద్యార్థులకు సాంప్రదాయ తరగతులకు బదులుగా అనేక రకాల వినోదాత్మక, విద్యా సంబంధిత కార్యక్రమాలు నిర్వహిస్తారు. దీని ద్వారా విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసే ప్రయత్నం చేస్తారు.

**నో బ్యాగ్ డే'లో విద్యార్థులకు వినోదం, విజ్ఞానం**

క్విజ్ పోటీలు: విద్యార్థుల జ్ఞానాన్ని పరీక్షించేందుకు, వారిలో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు క్విజ్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. వృత్తి విద్యా శిక్షణ: విద్యార్థులకు వివిధ వృత్తులపై అవగాహన కల్పించి, ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ ఇస్తారు. సెమినార్లు, చర్చలు: సమకాలీన అంశాలపై నిపుణులతో సెమినార్లు నిర్వహించి, విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తారు. క్రీడా పోటీలు: విద్యార్థుల్లో శారీరక ధారుడ్యాన్ని పెంపొందించేందుకు వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తారు. లలిత కళలు: డ్రాయింగ్, పెయింటింగ్, సంగీతం, నృత్యం వంటి లలిత కళల్లో విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీస్తారు. మాక్ పార్లమెంట్: విద్యార్థులకు రాజకీయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు మాక్ పార్లమెంట్ నిర్వహిస్తారు.

దీనిపై మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... "విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తిని పెంచేందుకే 'నో బ్యాగ్ డే' కార్యక్రమం. ఇది విద్యార్థులకు ఒక వినూత్న అనుభూతిని అందిస్తుంది. నైపుణ్యాధారిత విద్యకు ప్రాధాన్యత ఇవ్వడమే మా లక్ష్యం. 'నో బ్యాగ్ డే' అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు, ఇది విద్యావ్యవస్థలో ఒక నూతన శకానికి నాంది పలుకుతుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మరింత ఉత్సాహంగా, సంతోషంగా విద్యను అభ్యసిస్తారని ఆశిద్దాం" అని అన్నారు.

# బ్రిటీష్‌వాళ్లు ఒక్క ఇంగ్లీష్‌ని మాత్రమే వదిలేసి అంతా తీసుకుపోయారు: చంద్రబాబు

అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని చెప్పారు. బ్రిటీష్ వాళ్లు ఒక్క ఇంగ్లీష్ ను మాత్రమే మనకు వదిలేసి... మన దేశం నుంచి అంతా తీసుకుపోయారని అన్నారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ మాత్రమే ఉండేవని... ఆర్థిక సంస్కరణల తర్వాత ప్రైవేట్ సంస్థల ఎంట్రీ ఇవ్వడం ఒక గేమ్ ఛేంజర్ అని చెప్పారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ను కలుస్తానని చెప్పినప్పుడు రాజకీయ నాయకులతో తనకు సంబంధం లేదని ఆయన చెప్పారని... ఆ తర్వాత ఆయనను ఒప్పించి అపాయింట్ మెంట్ తీసుకున్నానని, 45 నిమిషాలు మాట్లాడానని తెలిపారు. హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ కంపెనీ పెట్టాలని కోరానని చెప్పారు. ఇప్పుడు అదే మైక్రోసాఫ్ట్ కు తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల సీఈవోగా ఉన్నారని కొనియాడారు. మన దేశానికి ఉన్న గొప్ప వరం జనాభా అని చంద్రబాబు చెప్పారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్యను ఎదుర్కొంటున్నాయని... మన దేశానికి మరో 40 ఏళ్ల వరకు ఆ సమస్య లేదని అన్నారు. అందరం కలిసి కృషి చేస్తే త్వరలోనే భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని చెప్పారు.

# భారీ భూకంపం ధాటికి మయన్మార్‌లో 25మంది మృతి

ప్రార్థనా మందిరాలు, గోపురాలు కూలిపోయాయి. భూకంపం నేపథ్యంలో, మయన్మార్ సైనిక ప్రభుత్వం అంతర్జాతీయ సాయం కోరింది. మానవతా దృక్పథంతో సాయం అందించాలని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేసింది.

**బ్యాంకాక్‌లో ముగ్గురి మృతి**

థాయిలాండ్ లోనూ ఇవాళ భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. రాజధాని బ్యాంకాక్ లో ఓ భారీ భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో ముగ్గురు మరణించారు. ఈ భవనం శిథిలాల్లో 80 మంది చిక్కుకున్నట్టు థాయిలాండ్ ప్రభుత్వం ప్రకటించింది. సహాయక సిబ్బంది ఇప్పటివరకు ఏడుగురిని కాపాడారు.

**ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసిన భారత్**

థాయిలాండ్ లో భారతీయుల సహాయార్థం ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ ఏర్పాటు చేశారు. భూకంపం ప్రభావానికి గురైన భారతీయులు ఈ హెల్ప్ లైన్ సేవలు వినియోగించుకోవాలని థాయిలాండ్ లోని భారత ఎంబసీ పేర్కొంది. థాయిలాండ్ లోని భారత ఎంబసీ ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్: o66 618819218

## అక్కడ 400 ఎకరాల భూమిని అమ్మడాన్ని

# తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా: కేటీఆర్

సరీస్పృపాలు, ఇంకా 200లకు పైగా పక్షి జాతులు నివసిస్తున్నాయి. అంతేకాకుండా, ఆ ప్రాంతంలోని శిలా నిర్మాణాలు బిలియన్ సంవత్సరాల చరిత్రను కలిగి ఉన్నాయి" అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ప్రాంతం పర్యావరణపరంగా ఎంతో ముఖ్యమైనదని ఆయన నొక్కి చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రకృతి రక్షణ గురించి మాట్లాడుతున్న ప్రభుత్వం, మరోవైపు ప్రకృతిని నాశనం చేసేందుకు సిద్ధం కావడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. "ఈ భూమిని వాణిజ్య కేంద్రంగా మార్చి, భారీ భవనాలు, షాపింగ్ మాల్స్ నిర్మించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇది నగర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తుంది" అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అవివేకపు విధానాన్ని వెంటనే విరమించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పర్యావరణ పరిరక్షణకు తీసుకున్న చర్యలను కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అభివృద్ధి పేరుతో పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఈ భూమి అమ్మకం వెనుక ఉన్న ప్రభుత్వ ఉద్దేశాలను ప్రశ్నించారు.

# 6వ రోజు కొనసాగిన సీపిఐ పార్టీ ఆందోళన కార్యక్రమం







జనసముద్రంన్యూస్, మార్చి 28, నర్సరావుపేట.

దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో 6వరోజు ప్రచార ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా పల్నాడు జిల్లా నరసరావుపేట లోని 20 వార్డులలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మరియు సిపిఐ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల విడనాడాలని ఈ ఆందోళన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజా వ్యతిరేక విధానాల్ని పాల్పడుతుందని అదేవిధంగా కార్పొరేట్ శక్తులకి నరేంద్ర మోడీ ఊడిగం చేస్తూ, రాయితీలు కల్పిస్తూ సామాన్య , మధ్యతరగతి ప్రజల పైన పెనుబారాలు మోపుతూ విద్య, వైద్యం పేదలకు అందుబాటులో లేకుండా చేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయం సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, యావన్మంది ప్రజలు రైతులు, కార్మికులు సిపిఐ చేసే పోరాటాల్లో భాగస్వామ్యులై ప్రజా కంటకుల పైన పోరాటం నిర్వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా, నాగేశ్వరావు, గోవింద్ రెడ్డి, గుంజి శీను, దానియేలు, మనీ, శైలజ ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన కార్యక్రమం

**ఉద్యాన శాఖ అధికారులు, సహాయ వ్యవసాయ శాఖ సంచాలకులు, రైతు సేవ కేంద్రంలో పనిచేస్తున్న సహాయులు, రైతులు, పాల్గొనడం**







అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చి 28 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు మండలంలో కోడూరు – 4 రైతు సేవా కేంద్రంలో రైతులుకు రైతు సేవ కేంద్రాల సిబ్బందికి భూ ఆరోగ్య సేవ ఫలితాల పత్రము ఆధారముగా పంటలకు ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమముకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కే కవిత సహాయ వ్యవసాయ సంచాలకులు (రెగ్యులర్) రైల్వే కోడూరు వారు రైతులు భూ ఆరోగ్య ఫలితాలను తెలుసుకుని భూసార పరీక్షా కేంద్రాలను సూచించిన విధముగా ఎరువుల వినియోగం చేస్తే భూమి ఆరోగ్యం కాపాడుతూ ఎరువులు పై ఖర్చులు తగ్గించుకొని అధిక దిగుబడులు పొందవచ్చునని తెలిపారు, రైతు సేవ కేంద్రం లో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ వ్యవసాయకులు 2024 మరియు 25 సంవత్సరంలో భూసార పరీక్ష ఫలితాలు వచ్చిన రైల్వే కోడూరు మండలంలోని 920 మంది రైతులకు ఫలితాలు ఆధారంగా రైతులు చే ఎరువులు వేయించి రైతులు అధిక దిగుబడులను పొందేలా కృషి చేయాలని ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారి రైల్వే కోడూరు జి సుధాకర్ భూ ఆరోగ్య ఫలితాల పత్రము ఆధారంగా ఎలా ఎరువులు వెయ్యాలో రైతు సేవా కేంద్రం సిబ్బందికి రైతులకు వివరంగా విశ్లేషించి తెలియజేయడం జరిగినది.. ఉద్యాన శాఖ అధికారి రైల్వే కోడూరు ఎం భాస్కర్, ఉద్యాన పంటల్లో ఎరువుల వినియోగంపై రైతులకు వివరించడం జరిగినది.. మండలంలోని రైతు సేవా కేంద్రాలలో పని చేయనున్న గ్రామ వ్యవసాయ సహాయులు, గ్రామ ఉద్యాన సహాయులు, రైతులు పాల్గొనడం జరిగినది..

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పంచ ప్రాధాన్యాలు



దొనకొండ మార్చ్ 28 జన సముద్రం : మండలంలో

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పంచ ప్రాధాన్యాలు ప్రభుత్వం వారి ఏర్పాటు చేయడమైనది ఇందులో భాగంగా దొనకొండలో ఒంగోలు డూమా పిడి జి జోసెఫ్ కుమార్ మరియు ఈఓఆర్డి షేక్ ఆదామ్ షరీఫ్ ఏపీవో దేవయ్య ఆధ్వర్యంలో దొనకొండ లో సమావేశ హాల్ నందు సీసీలు, టి ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తో సమావేశం నిర్వహించారు. ప్రకాశం జిల్లా దొనకొండ లో జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద పంచ ప్రాధాన్యాలు రాబోయే 2025 26 సంవత్సరానికి మూడు నెలల్లో ఉపాధి హామీ పథకంలో గ్రామస్థాయిలో పంచ ప్రాధాన్యాలైన పశువుల నీటి తొట్టెల నిర్మాణం మరియు లక్ష్యం మేరకు ఫారం పండ్ల నిర్మాణం పూర్తి చేయుటలో పంట కాలువల పూడికతీయుట సాగునీటి చెరువులు పూడిక మరియు ఉపాధి హామీలో వేతనం రోజుకు 290 నుంచి 300 వరకు రూపాయలు తగ్గకుండా ఉండేలా చూడ్డానికి ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు సమావేశంలో హాల్ నందు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒంగోలు డూమా పిడి జి జోసఫ్ కుమార్ మాట్లాడుతూ రైతు పొలాలలో పడిన వర్షపు నీటిని ఒడిసిపట్టి ఆ నీటిని సేద్యపు నీటి కుంటలోకి మళ్లించి నీటిని వాడుకునే పంటలను సంరక్షించుకోవటమే ఫారం పాండు ముఖ్య ఉద్దేశమని గ్రామంలో రోజువారి పని కోరే కూలీలలో 15 నుంచి 20% వరకు ఫారం పాండ్ పని యందు నియమించాలంటూ ఇన్ లేట్ ఛానల్ వెడల్పును మూడు మీటర్ల నుండి రెండు మీటర్లకు తగ్గించి మరియు అవుట్ లెట్ పనులకు మెటీరియల్ పనులు లేకుండా త్వరిత గతిన పూర్తి చేయాలని పలు అంశములపై వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీవో దేవయ్య, ఈ ఓ ఆర్ డి షేక్ ఆదం షరీఫ్, మరియు టిఏలు ఎఫ్ఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రాభివృద్ధి సాధ్యాసాధ్యాలపై సమలోచనలు

**- తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్ తో జూలకంటి భేటి.**



జన సముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 28

మాచర్ల : రెండు దశాబ్దాలుగా మాచర్ల నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం, మాచర్ల నియోజకవర్గానికి శాసన సభ్యులుగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి గెలుపొందడంతో నియోజకవర్గానికి మహర్దశ పట్టనున్నది. రానున్న రోజుల్లో నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి వైపు పయనించడానికి వడివడి అడుగులు పడుతున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రమైన మాచర్ల పట్టణం నలుదిశలా అభివృద్ధి వికేంద్రీ కరణ జరిగేలా ప్రాథమికంగా అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాలు, సౌకర్యాలు, ప్రభుత్వరంగ సేవలు, వినోదం, ఆహ్లాదం, క్రీడలు వంటి వాటి వాటిపై స్థానిక శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టి కేంద్రీకరించారు. ప్రజకు మెరుగైన వైద్యసేవలు, ప్రజా సేవలకు ఒకే ప్రాంగణంలో సమగ్ర ప్రభుత్వ కార్యాలయాలు, వినోదం, ఆనందం, ఆరోగ్యం కోసం రెండు ఎకరాల్లో గ్రీన్ గార్డెన్ పార్క్, వాకింగ్ ట్రాక్, క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా స్టేడియం వంటి నూతన నిర్మాణాలు చేపట్టేందుకు ఎమ్మెల్యే జూలకంటి సంకల్పించినట్లు తెలుస్తోంది. ఇవన్నీ కార్యరూపం దాల్చే దిశగా.. శుక్రవారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో మాచర్ల తహశీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషర్ వేణుబాబుతో ఎమ్మెల్యే భేటి అయ్యారు. అభివృద్ధికి సంబంధించిన మౌలిక సదుపాయాల కల్పనకై మాచర్ల గ్రామ కంఠం రెవిన్యూ ల్యాండ్స్ మ్యాప్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. 5 ఎకరాల్లో 100 పడకల ప్రభుత్వాసు పత్రిమాచర్ల ప్రభుత్వాసుపత్రిని 100 పడకలుగా ఆధునీకరిం చేందకు కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదనలు పంపారు. ఈ మధ్యకాలంలో జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామాత్యులు సత్యకుమార్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్థానిక ఆసుపత్రి అప్ గ్రేడ్ కు సంబంధించిన ప్రతి పాదనలను అందజేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వా సుపత్రి 100 పడకల మల్టీ ప్పెషాలిటీ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ కానున్నది. అలా జరగాలంటే అందుకు అవసరమైన భూమి, మౌలిక వసతులపై దృష్టిసారించాల్సి ఉంది. ఇందుకుగానూ కనీసం 5 ఎకరాల భూమి ఆసుపత్రి అప్ గ్రేడ్ కు అవసరం. ఆసుపత్రి నూతన భవనాలకు, మౌలిక వసతులకు సంబంధించి రెవిన్యూ వారి వద్ద అందుబాటులో ఉన్న భూములను ఎమ్మెల్యే సమీక్షించారు. అలానే సాధ్యమైనంత త్వరలో కావాల్సిన ప్రభుత్వ భూమిని సమీకరించి.., నిర్మాణాలు చేపట్టే దిశగా అడుగులు పడాలనే చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కిరణ్ కు ఎమ్మెల్యే సూచించారు. 10 ఎకరాల్లో క్రీడా స్టేడియం రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేసి.., క్రీడాకారులను ప్రోత్సహించాలన్నది ఎన్డీఏ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం. ఈ నేపథ్యంలో మాచర్ల పట్టణ శివారులో ఎక్కడైనా 10 ఎకరాల ప్రభుత్వ భూమిని సమీకరించి, స్టేడియం నిర్మాణం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులకు సూచించారు. తహశీల్దార్, మున్సిపల్ కమీషనర్ భేటిలో దీనిపై ఎమ్మెల్యే ప్రస్తావించారు. స్థానికంగా పట్టణ ప్రజలకు 2 ఎకరాల్లో పార్క్ నిర్మాణానికి కూడా కావాల్సిన భూమి, మౌలిక వసతుల కోసం అవసమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషన్ వేణుబాబుకు ఎమ్మెల్యే సూచించారు. మాచర్ల నియోజకవర్గ సమగ్రాభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి వేస్తున్న అడుగులు చూసి.., భవిష్యత్తులో మాచర్ల రూపురేఖలు మారిపోవడంలో ఖాయంగా కనిపిస్తుందని ఇప్పటికే రాజకీయ విశ్లేషణలు ఊపందుకున్నాయి. ఎమ్మెల్యేతో భేటి అయిన వారిలో రెవిన్యూ, మున్సిపల్, పీడబ్లుడీ శాఖల అధికారులు ఉన్నారు.

# పగడాల ప్రవీణ్ ఆత్మకు శాంతి కోరుతూ ఏ బీ ఎం చర్చి సంఘం ర్యాలీ




దొనకొండ మార్చి 28 జనసముద్రం : మండల కేంద్రంలో ఏ బీ ఎం చర్చి సంఘం పాస్టరు ప్రవీణ్ ఆత్మకు శాంతి చేకూరాలంటూ దొనకొండ ఏ బీ ఎం చర్చ్ సంఘ సభ్యులు శాంతి యుత ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రజలు భారీ ఎత్తున పాల్గొనడం తో పాటు కోవొత్తుల ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమం లో పాస్టర్ డి. ప్రభుదాస్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, యవనస్తులు స్త్రీలు పాలుగొనడం జరిగింది.



# టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుకు భద్రత పెంచాలని ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రభుత్వానికి నివేదిక

జనసముద్రంన్యూస్, మార్చి 28, నర్సరావుపేట.

వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ గురించి శ్రీ కృష్ణదేవరాయలు లోక్ సభ లో ప్రస్తావించి దేశ రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించారు. ఇది వైసీపీ నేతలకు దిమ్మతిరిగేలా చేసింది. దీంతో ఆయనపై దాడులు జరిగే ప్రమాదం ఉందని, వెంటనే ఎంపీకి భద్రత పెంచాలని ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రభుత్వానికి సూచించినట్లు సమాచారం. అలాగే ఢిల్లీలోనూ ఆయనకు భద్రతను ఏర్పాటు చేయాలని పేర్కొన్నట్లు తెలుస్తోంది.

# మానవత స్వ చ్ఛంద సేవా సంస్థ చిరు ఆర్థిక సహాయం

**- మానవసేవయే మాధవసేవ అంటూ వీరికి జేజేలు పలికిన గ్రామస్తులు**







అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్ మార్చ్ 28 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు నందు "మానవత స్వ చ్ఛంద సంస్థ" వారు 28–03–2025 న ఓబులవారిపల్లె మండలం చెన్నరాజుపోడు గ్రామ పంచాయతీ చెందిన గాడివారిపల్లె అరుంధతివాడ నివాసి వృద్ధరాలైన ఇరువురి సుబ్బమ్మ, వడ్డిపల్లె కు చెందిన కోళ్ల సుబ్బమ్మ కు, మతి స్థిమితం లే ని కుంచెం.సంధ్య అనే బాలికకు పై సంస్థ ఒకోక్కరికి 3000/– రూపాయలు అందచేశారు.దీనికి గాను మానవత స్వ చ్ఛంద సంస్థ వై యస్ ఆర్ కడప జిల్లా యూనిట్ వారు 5000/–రూపాయలు కోడూరు మానవత సంస్థ వారు 4000/–రూపాయలు వెరసి మొత్తం 9000/–రూపాయలు ఇవ్వండం జరిగింది. ఈ కార్యక్రమం లో మానవత సంస్థ ఛేర్మేన్ కీర్తి పాటి ప్రసాద్ వర్మ మరియు డైరెక్టర్స్ యన్. మురళీ క్రిష్ణ, పుల్లగంటి నారాయణ గౌరవ సభ్యులు జి. రమేష్, కె. వెంకట సుబ్బయ్య, కె. సుబ్బయ్య,బి. చలపతి, పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం

## 29 - 03 - 2025 దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ

# ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పర్యటన వివరాలు:



దొనకొండ మార్చి 28 జన సముద్రం :1 ఉదయం : 8.00 కి ముండ్లమూరు మండలం, ముండ్లమూరు టౌన్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేస్తారు.2 ఉదయం : 9.00 కి తాళ్లూరు మండలం, తాళ్లూరు టౌన్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరిస్తారు.3 ఉదయం : 10.00 దర్శి మండలం, దర్శి పట్టణం గడియార స్థంభం వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం మరియు నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలకి పూలమాలు వేసి జెండా ఆవిష్కరిస్తారు.4 ఉదయం: 10.30 తదుపరి దర్శి పట్టణం లోని ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ షెడ్ ని ప్రారంభిస్తారు 5 ఉదయం : 11.30 కి దొనకొండ మండలం, దొనకొండ టౌన్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరిస్తారు.6 మధ్యాహ్నం : 12.30 కి కురిచేడు మండలం, కురిచేడు పట్టణం లో తెలుగుదేశం జెండాని ఆవిష్కరిస్తారు. కావున నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాలో ఉన్న సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయవల సినదిగా కోరుచున్నాము. ఇట్లుతెలుగుదేశం పార్టీ కార్యాలయం, దర్శి నియోజకవర్గం.




# ప్రపంచ రంగస్థల నాటక దినోత్సవం సందర్భముగా తుమ్మల హరినాథ్ కు సన్మానం

లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ మార్చ్ 28

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం మద్ది రేవుల గ్రామం ఈడిగ పల్లె నివాసి రంగస్థల కళాకారుడు అయిన తుమ్మల హరినాధుని ఆల్ ఇండియా కళాకారుల సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు మాడుగల సుధీర్ దృశ్యాల కప్పి మెమెంటో పాటు ప్రశంసా పత్రం ఇచ్చి సత్కరించడం జరిగినది ప్రపంచ రంగస్థల నాటక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 27 న జరుపుకుంటారు. అంతర్జాతీయ రంగస్థల నాటక సంస్థ 1961లో ఈ దినోత్సవాన్ని మొదట ఏర్పాటు చేసింది. ప్రతి సంవత్సరం నాటక ప్రదర్శనల ద్వారా ప్రపంచవ్యాప్తంగా వేదికలపై కళాకారులతో అప్పటి నుండి ఇప్పటివరకు నిర్వహించబడు తుంది. మరుగున పడుతున్న కళాకారులను ఆదరిస్తూ కర్ణాటక రాష్ట్రంలోని చింతామణి లోని శ్రీ విద్యా గణపతి రంగస్థల కళామందిరం నందు ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భముగా ఈ ఏడాదికి గాను మార్చ్ 27 గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సకల కళారంగం – ఆల్ ఇండియా కళారంగ సంస్థ తెలుగు, తమిళం, కన్నడ పౌరాణిక పద్యనాటక ప్రదర్శనలు చేసిన పలువురు కళాకారులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్,కర్ణాటక, తమిళనాడుకు చెందిన ఆల్ ఇండియా కళారంగం కమిటీ సభ్యులు ఎం. రవివర్మ, వంగపండు కృష్ణ, హెచ్. ఎన్. శ్రీనాథ్, ఆల్ ఇండియా కళా రంగం తమిళనాడు కన్వీనర్ శంకరనారాయణ, కర్ణాటక కన్వీనర్ శ్రీనివాస్ ,రాము , బాలకృష్ణ,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోవులకు మేత (గడ్డి)

## దాహం (నీరు) అందించడం మానవ ధర్మం

### మూగ జీవాల ను ఆదుకోండి ఆకలి దప్పిక తీర్చండి

### చైర్మన్: పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి

ముక్కా వారి పల్లి జన సముద్రం,న్యూస్ మార్చి: 28ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి చెన్నై –హైదరాబాద్ రహదారి మార్గం శ్రీ వెంకటేశ్వర తిరుమల తిరుపతి దేవస్థానకళ్యాణ మండపం సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి ఆధ్వర్యంలో గోవులు ఉన్న పేద కుటుంబాలకు పాడి ద్వారా జీవనం కొనసాగిస్తున్న ఉన్న పేద కుటుంబాలకు జైశ్రీరామ్, జై శ్రీకృష్ణ, జై గో సంరక్షణ జై గోమాత అను నినాదాలతో గోవులకు మేత ఉచితంగా అందించు కార్యక్రమమునకు శ్రీకారం చుడుతున్నారు దాతలు నోరులేని మూగజీవాల ఆకలి తీర్చుటకు వారి వంతు సహాయంగా గడ్డిని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారికి అందించి నమోదు చేసుకోగలరు గడ్డి అందించిన వారి పేర్లను శిలాఫలకంపై గోశాల నిర్మాణ కార్యక్రమంలో




లిఖించబడును సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ 970310575 5, 73 86 10 18 53, 9030068619,73 82 86 86 19, 8501005384.



## పేదవాడి ఆకలి తీర్చడమే అల్లాహ్ ఒక్క సందేశం: బాదన్ బాయ్.

జన సముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 28.

ది: (30/03/2025) ఆదివారం మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలో ఉగాది, రంజాన్ పండగల సందర్భంగా మాచర్ల పట్టణంలోని మండాది రోడ్లో, లేపరసి కాలనీలో పలనాడు జిల్లా నూరు బాషా టిడిపి సాధికార సమితి కన్వీనర్ బాదన్ బాయ్ ఆధ్వర్యంలో కాలనీ లోని పేదవారికి శుక్రవారం రోజు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ ప్రతి పేదవాడి ఆకలి తీర్చడమే అల్లా ఒక్క సందేశం, ఆయన చెప్పినటువంటి మాటల ప్రకారం నడిస్తే మనందరికీ అల్లా బర్కత్ ఇస్తారని, విశ్వాసం అందరికీ ఉంటుందని, అందుకే ఆయన అడుగుజాడల్లో నడిచాను, ఈరోజు పేదలకు భోజనం పెట్టగలిగాను అని అన్నారు,రంజాన్ పండగ అంటేనే ఉపవాసాల పండగనీ, ఈ యొక్క ఉపవాసాన్ని ఎందుకు పెట్టారంటే డబ్బు ఉన్న వాడు కూడా పేదవాడి ఆకలి తీర్చగలగాలి, ప్రతి ముస్లిం కూడా రంజాన్ పండక్కి ఇటు భోజనం పెట్టడం గాని, డబ్బు రూపాన గాని పేదవాడికి ఈ సహాయం చేస్తే అల్లా బర్కత్ ఇస్తారని ముస్లింలు నమ్మకం,అని టీడీపీ సీనియర్ నాయకులు షేక్ బాదన్ బాయ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బాధనబాయ్ కుటుంబ సభ్యులు మరియు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు



## సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి

జన సముద్రం న్యూస్ కారంపూడి, మార్చి 28సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మ రెడ్డి అన్నారు. వెల్దుర్తి ఎమ్మెల్యే కార్యాలయం లో నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో కారంపూడి పట్టణానికి చెందిన బిక్కం మంగమ్మ కు 30000వేలు రూపాయలు చెక్కు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కటికలు బాలకృష్ణ , తండా మస్తాన్ జానీ, ఎస్పిఆర్ కృష్ణ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## భక్తి శ్రద్ధలతో జరుగుతున్న పరిశుద్ద సిలువ మార్గం

## పెద్ద సంఖ్యలో పాల్గొంటున్న క్రైస్తవ విశ్వాసులు

జనసముద్రం న్యూస్, జ్ఞానపురం,విశాఖపట్నం,మార్చ్28,

తపస్సు కాల పరిశుద్ద సిలువ మార్గం భక్తి శ్రద్ధలతో జరుగుతున్నది,,సిలువ మార్గంలో పాల్గొనడానికి జ్ఞానపురం పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న కతోలిక క్రైస్తవ విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారనీ పునీత పేతురు దేవాలయం భక్త సంఘాల నాయకులు బేతా జోసెఫ్ చెప్పారు,,మొత్తం సిలువ మార్గం రేవరెండ్ ఫాదర్ మురళి ఎమ్ ఎస్ ఎఫ్ ఎస్ గారి ఆధ్వర్యంలో జరిగింది,,పరిశుద్ద సిలువ మార్గం అనంతరం రక్షణ గిరి కొండ పై దివ్య పూజబలి జరిగింది,,

# ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి

**- ఏ జీవి అంతరించినా దాని ప్రభావం మానవాళి మీదే**

**- ఎకో వైజాగ్ ను జయప్రదం చెయ్యాలి.**

**- విత్తనాలు సేకరించి సామాజిక వనాలు పెంచాలి**

**-. జె వి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ**





జనసముద్రం న్యూస్, జ్ఞానపురం,విశాఖపట్నం, మార్చ్ 28,

ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి, ఎకో వారియర్ జె వి రత్నం పిలుపునిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం సెంట్ జోసఫ్ డిగ్రీ కళాశాలలో గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ కె మాణిక్య కుమారి నేతృత్వంలో నిర్వహించిన వెల్డిక్టరి సమావేశం లో ఆయన మాట్లాడారు. జి వి ఎం సి పరిధి లో అమలవుతున్న ఎకో వైజాగ్ ను జయప్రదం చేయాలని కోరారు. భూమి మీద ఏ జీవి అంతరించినా దాని ప్రభావం మానవాళి మీదే పడుతుంది అని హెచ్చరించారు. వేసవిలో మనం ఆహారంగా తీసుకునే దేశీయ పండ్ల విత్తనాలు సేకరించి విత్తన బంతులు తయారు చేసి సామాజిక వనాలు పెంచాలి అని కోరారు. ఈ వేసవి కాలంలో పశుపక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచాలని కోరారు. ధాన్యం కంకుల కుచ్చులు తయారు చేసి పిచ్చుకలను పరిరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోటనీ విభాగం హెడ్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ కన్వీనర్ అయిన డాక్టర్ కె మాణిక్య కుమారి మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చెయ్యాలి అన్నారు. తమ క్లబ్ వైజాగ్ లో తమ బాధ్యతగా నిరంతరం పర్యావరణ పరిరక్షణ కోసం, సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు అని వివరించారు. విద్యార్థులు అకుంఠిత దీక్షతో పర్యావరణ పరిరక్షణకు కృషి చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఫ్యాకల్టీ డాక్టర్ ఎన్ నాగరాజు, డాక్టర్ ఎం పద్మ సుందరి, గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ ప్రెసిడెంట్ కె. ప్రీతి , సెక్రటరీ ఎన్ మానస, నూతన ప్రెసిడెంట్ ఎ సంజన , సెక్రటరీ ఎస్ లక్ష్మి కీర్తన తదితరులు మాట్లాడారు. అనంతరం తాము నిర్వహించిన పోటీల్లో విజేతలు అయినా విద్యార్థినులకు యెన్ నాగరాజ్ గారు బహుమతులు అందజేశారు,,

# ఉగాది , శ్రీరామనవమి, ఆఫర్స్ తో కుట్టు మిషన్లు

### - మహిళా శక్తి చైర్మన్ : ఎదల్లా .అరుణారెడ్డి





ముక్కా వారి పల్లి జన సముద్రం న్యూస్ మార్చ్, 28ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చెన్నై- హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం ప్రక్కన ఉన్న ప్రభుత్వ కెనరా బ్యాంక్ ప్రక్కన ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి ఆధ్వర్యంలో జాతీయ మహిళా శక్తి ఆర్గనైజేషన్ చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ మహిళా శక్తి ఆర్గనైజేషన్ చైర్మన్: ఏదల్లా. అరుణ రెడ్డి మహిళలు అభివృద్ధి పథంలో పయనించుటకు మహిళలు ప్రతి కుటుంబంలో ప్రతి ఇంటిలో టైలరింగ్ కుట్టు మిషన్ ఉండాలని అందులో భాగంగా మహిళలు అభివృద్ధి చెందుటకు మంచి అవకాశం కలదని వారి ఖాళీ సమయంలో వారి శరీరానికి వ్యాయాయం కూడిన ఎక్సర్సైజ్ వారి శరీరానికి అందుతుందని వారి సొంత పనులు నిమిత్తం మరియు ఇతర పక్క వారి పనుల నిమిత్తం కుట్టు మిషన్ ద్వారా టైలరింగ్ చేస్తూ ప్రతి ఒక్క మహిళ వారి స్వయంకృషితో పట్టుదలతో అభివృద్ధి చెందుటకు అవకాశం కలదని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలని సరసమైన ఆఫర్లతో టైలరింగ్ కుట్టు మిషన్లు పొందగలరని కుటుంబానికి అండగా నిలుచుటకు ప్రతి ఒక్క మహిళ కృషి చేయాలని మహిళల అభివృద్ధి కొరకు ఉగాది మరియు శ్రీరామనవమి శుభాకాంక్షలు తో ఆఫర్ నందు కుట్టుమిషన్లు టైలరింగ్ కుట్టు మిషన్లు అందుబాటులో కలవని ప్రతి ఒక్క మహిళ ప్రతి ఒక్క ఇంటిలో టైలరింగ్ కుట్టు మిషన్ ఉండే విధంగా కుటుంబ యజమాని సహాయం తీసుకొని ప్రతి ఒక్క మహిళ టైలరింగ్ కుట్టు మిషన్ ఆఫర్ నందు పొందగలరని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలని జాతీయ మహిళా శక్తి ఆర్గనైజేషన్ చైర్మన్ ఎదల్లా. అరుణారెడ్డి ముక్క వారి పల్లె తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలో పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు. ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల లోపల జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం ,కెనరా బ్యాంక్, ప్రక్కన ముక్కా వారి పల్లె సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 9703105755 ,7386101853, 8688069374, 8501005384, 9440883354.

## మాచర్ల ప్రొహిబిషన్ మరియు ఎక్ష్చేంజ్ స్టేషన్

## పరిధిలో హసనాబాద్ తండా చింతల తండాలో జరిగిన నవోదయం 2 కార్యక్రమం





మాచర్ల, మార్చి 28, జనసముద్రంన్యూస్.

28.03.2025 న " అనగా శుక్రవారం 'నవోదయం 2" కార్యక్రమం లో భాగంగా మాచర్ల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ పరిధిలోని మాచర్ల మండల పరిధిలోని ఏ కేటగిరి గ్రామం అయిన "హస్నాబాద్ తండా మరియి చింతల తండా " గ్రామములలో "గ్రామ సభలు" నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమీషనర్, ఎమ్.రవి కుమార్ రెడ్డి, ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్, గుంటూరు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి.సూర్య నారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాచర్ల అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ సోమల నాయక్ విపి సౌత్ , ఆటవీ శాఖ అధికారులు మరియు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఉన్నత అధికారులు మాట్లాడుతూ సారాయి తాగడం ఆరోగ్యానికి హానికరం అని, ప్రజలు సారాయి కి దూరంగా ఉండాలని, సారాయి సంబంధం వున్న నేరాలలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని, యువత తమ భవిష్యత్ ను చక్కగా ఉంచుకోవాలని, చెడు మార్గం లో వెళ్లకుండా విద్య, ఉద్యోగాలు కోసం కృషి చేయాలని తెలిపారు. అలాగే సారాయి సంబందిత నేరములకు దూరంగా వున్న వారికి, నిభందనల మేరకు పునరావాసం కల్పించడం మరియు ఎమ్.జి.ఆర్.పి కార్యక్రమం కింద 100 రోజులు పని కల్పించడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే గ్రామస్తులు అందరితో కలసి "నవోదయం ప్రతిజ్ఞ"చేయడం జరిగింది. అనంతరం అవగాహనా కార్యక్రమం లో "నాటు సారాయి" వలన కలిగే ఆరోగ్య దుష్ఫలితాలను గురించి మరియు నాటు సారాయి నేరముల కు సంబందించి చట్ట పరంగా తీసుకొనే చర్యలు గురించి ప్రజలు కు వివరించారు. స్థానికులు తో కలిసి మాట్లాడుతూ సారాయి తయారు చేయడం, సారాయి రవాణా చేయడం, సారాయి కలిగి ఉండడం మరియు విక్రయించడం చట్ట రీత్యా నేరములు అని, కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అలాగే నాటు సారాయి గురించి ఎలాంటి సమాచారం వున్న తమకు తెలియ చేయవలసింది గా, అలాగే టోల్ ఫ్రీ నంబర్ 14405 కి కాల్ చేయవొచ్చని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాచర్ల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు ఇన్స్పెక్టర్ ఎన్. వెంకట రమణ , ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు సబ్ ఇన్స్పెక్టర్ ఆడాప్షన్ ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు.



## పెండింగ్ సమస్యాలను వెంటనే పరిష్కరించాలి

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,మార్చ్28,జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గాజువాక జోన్ కమిటీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు తేది 2/4/25 న ర్యాలీ బహిరంగ సభకు సిద్ధమవుతున్నారు. డే అండ్ నైట్ ప్యాకేజీ కార్మికులు, 66వ వార్డు పారిశుద్ధ్యం కార్మికులు జనరల్ బాడీ సమావేశాలు జరిగాయి. జోన్ కమిటీ గొలగాని అప్పారావు జనరల్ సెక్రెటరీ పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాపై దృష్టి పెట్టి మా పెండింగ్ సమస్యల డిమాండ్స్ పరిష్కరించాలన్నారు. పొరుగు సేవలు ఆప్కాస్ ఉద్యోగుల సిబ్బంది ఎన్ఆర్ఎం లకు 60సం ,. లకే ఇంటికి పంపిస్తున్నట్టు ప్రకటన చేశారు. ఇది దుర్మార్గం అని అన్నారు. జీవో నెంబర్ 15 పురపాలక సంస్థల్లోని పోరుగు సేవలు ఉద్యోగులకు వర్తించదని ఆ శాఖ కమిషనర్ సంపత్ కుమార్ పేర్కోవడం విడ్డూరం అన్నారు. కరుణించే వాలే కాటేస్తే ఎలా అని ప్రశ్నించారు. అందుకే వైజాగ్ రైల్వే డిఆర్ఎం ఆఫీస్ నుండి వచ్చేనెల రెండవ తేదీ బుధవారం ఉదయం 10 గంటల నుండి ర్యాలీ బహిరంగ సభ జయప్రదం చేయాలని అన్నారు. అనంతరం మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కు వినతి పత్రంపై సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. సత్యం, రామ లక్ష్మి, పద్మ, మంగ, చందర్రావు, శివ తదితరులు పాల్గొన్నారు



## జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా అడపా భరత్ కుమార్

## అడపాను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



గోకవరం. జనసముద్రం న్యూస్ మార్చ్ 28.జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా గోకవరం మండలం కామరాజుపేట గ్రామానికి చెందిన రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ అడపా భరత్ కుమార్ ను కూటమి ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా అడపాను స్థానిక ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ తంటికొండ దేవస్థానంపై ఘనంగా సత్కరించారు. గోకవరం మండలంలో గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి ఆడపా భరత్ కుమార్ సేవలందిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి వారి కుటుంబం టిడిపితో ప్రయాణం కొనసాగిస్తూ కష్టకాలంలో కూడా పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేశారు..గోకవరం మండలం ఎంపీపీ సభ్యుడిగా తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు విధేయుడుగా మంచి పేరున్న భరత్ బాబు మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైనందుకు పలువురు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భరత్ బాబు మాట్లాడుతూ నాపై నమ్మకంతో మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు ,ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని జగ్గంపేట మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు.



## ఉగాది స్పెషల్ బుక్ లెట్ ను ఆవిష్కరించిన మీడియా మిత్రులు

జన సముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 28.

పివిఆర్ న్యూస్ తెలుగు ఛానల్ ఆధ్వర్యంలో ఉగాది స్పెషల్ బుక్ లెట్ ను మాచర్ల పట్టణంలోని పివిఆర్ న్యూస్ తెలుగు ఛానల్ కార్యాలయంలో పాత్రికేయులచే ఆవిష్కరించడం జరిగింది. ఆవిష్కరించబడిన వారిలో న్యూస్ తెలుగు మేనేజింగ్ డైరెక్టర్ పివిఆర్ యాదవ్, అక్షర భూమి దినపత్రిక పల్నాడు జిల్లా బ్యూరో ఇంచార్జ్ పగిడిపల్లి విజయ్, జన సముద్రం దినపత్రిక పల్నాడు జిల్లా బ్యూరో ఇన్చార్జ్ బుట్టి అక్కయ్య,, ఆంధ్ర పత్రిక మాచర్ల టౌన్ రిపోర్టర్ శ్రీనివాసరావు, ప్రజారక్ష మాచర్ల టౌన్ రవికుమార్, ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ పివిఆర్ న్యూస్ తెలుగు ఛానల్ ద్వారా ఎన్నో ఉత్తమ కథనాలను అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతూ దూసుకుపోతున్న పివిఆర్ న్యూస్ తెలుగుఛానల్ భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ కథనాలను అందించాలని కోరారు.





## రేషన్ కార్డుల ఈకేవైసీ కార్యక్రమంలో బిజీ అయిన రెవెన్యూ సిబ్బంది

జనసముద్రంన్యూస్, మార్చి 28, వెల్దుర్తి.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల ఈకేవైసీ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో రెవెన్యూ సిబ్బంది గురువారం రాత్రి 9గం.లు అయిన రేషన్ ఈకేవైసీ పని లో బిజీ అయిపోయారు. మార్చి 31 చివరి రోజు కావడంతో అటు విఆర్ఓ గోసుల శ్రీనివాసరావు, విఆర్ఏ కోటయ్య మరియు రేషన్ డీలర్ ఆర్.వెంకట్రావు కార్డుదారుల ఈకేవైసీ కార్యక్రమం పూర్తి చేస్తున్నారు. ఈవిధంగా చేయడం పట్ల కార్డుదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## ఎంపీడీవో ఆఫీసు నందు జరిగిన బీసీ కార్పొరేషన్ లోన్ల కార్యక్రమం

జనసముద్రంన్యూస్, మార్చి 28, దుర్గి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ఎంపీడీవో ఆఫీసు నందు శుక్రవారం బీసీ కార్పొరేషన్ లోన్లు మరియు రెడ్డి, కాపు, బలిజ లోన్లకు సంబంధించి ఇంటర్వ్యూ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ మేనేజర్ చైతన్య, గోదావరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ మరియు అడిగొప్పల బ్యాంక్ మేనేజర్, దుర్గి మండలం ఎంపీడీవో పాల్గొనడం జరిగింది .



## ఆక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లనులిపట్టుకున్న అటవీశాఖ అధికారులు

జనసముద్రం న్యూస్ జన్నార ప్రతినిధి

మార్చి 28 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ఇంజన్ పెల్లి రేంజ్ పరిధిలోని ఆక్రమంగా కలమడుగు గ్రామానికి చెందిన మూడు ట్రాక్టర్ల నంబర్ %ఇస్త్ర. 19. 3577 యా.18.7092. ాూా.01=%.0755 గల మూడు ట్రాక్టర్లను ఇందన్ పెల్లి రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ ట్రాక్టర్లను పట్టుకొని రేంజికి తరలించారు అనంతరం వాటిపై కేసు నమోదు చేసినట్టు ఆయన ఈరోజు విలేకరులతో మాట్లాడారు ఇలాంటి విధంగా ఆక్రమణంగా ఇసుక తరలింపునకు గురి చేస్తే ఇకముందు కఠిన చర్యలు తప్పవని ఆయన వెల్లడించారు

# సిపిఎం ఆధ్వర్యంలో పంచాయతీ ఆఫీసు ముందు నిరసన

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, శుక్రవారం, మార్చ్ 28:– రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారెంటీలను అమలు చేయనందుకు సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం బోనకల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు రెండు గంటల పాటు నిరసన తెలియజేశారు.ఈ నిరసన దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే100 రోజులలో ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటికి 15 నెలలు అవుతున్న ఇంతవరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, కొన్ని పథకాలు రైతు రుణమాఫీ, రైతు భరోసా కొద్దిమంది రైతులకే ఇచ్చారని ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్స్ ఇంతవరకు ఎవరికీ ఇవ్వలేదని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడుతూ... ఎన్నికల ముందు సాధ్యం కానీ వాగ్దానాలను చేసి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయాలంటే మా వద్ద డబ్బులు లేవని ప్రభుత్వం ముసలి కన్నీరు కారుస్తుందని, ఇది రాష్ట్ర ప్రభుత్వం సరైన విధానం కాదని ఆరుగారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్ష అనంతరం ఆరు గ్యారెంటీల సంబంధించిన వినతి పత్రాన్ని బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వర్ కి లబ్ధిదారులతో కలిసి అందజేశారు. ఈ నిరసన దీక్షలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాస్, తెల్లాకుల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు గుగులోతు నరేష్,



బోనకల్ మండల మహిళా సంఘం సభ్యురాలు తెల్లాకుల రజిని, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, బోనకల్ పార్టీ శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, శాఖ సభ్యులు బిల్లా విశ్వనాథం, గద్దె రామారావు, చెన్నా లక్ష్యాద్రి, ఎస్కే సిలార్, రావినూతల శాఖ సభ్యులు జోనే బోయిన గురవయ్య, రామాపురం సీనియర్ నాయకులు కొండ నాగేశ్వరరావు, రాయన్నపేట నాయకులు వీరంకి ధనమూర్తి, ముష్టికుంట శాఖా సభ్యులు కొమ్మినేని పురుషోత్తం, ఏసుపొగు బాబు, బంక శ్రీను, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై దాడి దారుణం

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మార్చి 28 పోలవరం : కైకలూరు కు చెందిన న్యూస్ రైట్ పత్రిక ఎడిటర్ కురెళ్ళ కిషోర్ పై జరిగిన దాడి దారుణమని, దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని పోలవరం ప్రెస్ క్లబ్ సమావేశం డిమాండ్ చేసింది. సమావేశం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సొబ్బన రాజశేఖర్ బాబు అధ్యక్షతన శుక్రవారం పోలవరంలో జరిగింది కైకలూరు మండలంలో వైస్ ఎంపీపీ ఎన్నిక ఉద్రిక్త పరిస్థితులకి దారితీసిందని తెలుసుకున్న న్యూస్ రైట్ పత్రిక ఎడిటర్ కురెళ్ళ కిషోర్ ఆ సంఘటనను చిత్రీకరిస్తున్న సమయంలో కూటమికి చెందిన దాదాపు 30 మంది అతనిపై విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచారని సొబ్బన రాజశేఖర్ అన్నారు. వార్త కవరేజ్ చేస్తున్న జర్నలిస్టు పై కూటమి నాయకులు విచక్షణారహితంగా దాడి చేయడం అమానుషం అన్నారు.అన్యాయమన్నారు దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పోలవరం ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసింది . ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేవారు ఎలాంటి వారైనా ప్రజా కోర్టులో నిలబడాల్సిందేనని హెచ్చరించింది. ఇప్పటికైనా రాష్ట్ర



ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాపాడి పత్రికా స్వేచ్ఛకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సమావేశంలో దొడ్డి సుధాకర్ రాజు, తాళ్లపూడి లక్ష్మణరావు, కందుల రామ సూర్య చంద్రరావు రాము, కొంజం రాంబాబు, జైవరపు ఆదిశేషు, షేక్ షహీన్ షా భాష, సిద్దే రామారావు, పీతల అర్జున్ రావు, జల్లేపల్లి చిరంజీవి, ఆయన పత్ని బుజ్జి. తదితరులు పాల్గొన్నారు

## యధావిధిగా పదోతరగతి సాంఘిక శాస్త్రం పరీక్ష

జనసముద్రంన్యూస్, మార్చి 28.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా సాంఘిక శాస్త్రం పరీక్ష 1.4.25 అనగా మంగళవారం యధావిధిగా ఉదయం 9:30 నుంచి 12:45 నిమిషాల వరకు జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు ఓ ప్రకటనలో తెలియజేశారు రంజాన్ పర్వదినం ఈనెల 31వ తేదీ సోమవారం జరుగుతున్నందున పరీక్షను మంగళవారం నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించి ఆదేశాలు జారీ చేసిందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ మార్పును గమనించాలని ఆయన ఈ ప్రకటనలో కోరారు.





## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ లోన్స్ కోసం జరిగిన క్రెడిట్ క్యాంపు

మాచర్ల, మార్చి 28, ఆంధ్రపత్రిక.

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 28 .3. 2025 అనగా శుక్రవారం బీసీ కార్పొరేషన్ లోన్ కోసం క్రెడిట్ క్యాంపు జరిగింది. ఈ క్యాంపునకు 63 యూనిట్స్ గాను 506 మంది లబ్ధిదారులు ఆన్లైన్ చేసుకొనగా వారిలో 341 మంది క్రెడిట్ క్యాంపునకు హాజరయ్యారు. ఈ క్రెడిట్ క్యాంపునకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాచర్ల వారు, సి.జి.జి.బి మాచర్ల బ్యాంక్ వారు, సి.జి.జి.బి ఖమ్మంపాడు బ్యాంక్ వారు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాచర్ల వారు, సి. జి. జి.బి కొప్పునూరు వారు మేనేజర్లు, కోటేశ్వరరావు ,ఈవో (పీఆర్ %ద%ఆర్ డి) జే.వీ.ఏ.పీశర్మ , జెటి అధికారి హాజరైనట్టు మాచర్ల ఎంపీడీవో ఫణి కుమార్ నాయక్ తెలియజేశారు.



## ముస్లింలకు రంజాన్ తోఫా నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన బైర ఐలయ్య కురుమ

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.28)

జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీ:–పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లిం కుటుంబాలకు మేడ్చల్ నియోజకవర్గం పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్ప 8వ వార్డు మాజీ కౌన్సిలర్ స్వర్గీయ బైర హిమ జ్ఞాపకార్థం ఆమె భర్త బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజీవ్ గుహకల్ప దేవాదాయశాఖ అధ్యక్షులు బైర ఐలయ్య ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్పలోని ఉన్న బిలాల్ మజీద్ వద్ద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు సహాయంగా అందించాలనే లక్ష్యంతో స్వచ్ఛందంగా సుమారు 50 కుటుంబాలకు నిత్యవసరాలు సరుకులు అందించడం సంతోషకరంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిళ్ళల్ మజీద్ నిర్వాహకులు రహీం ఉమర్ సలీం ఎండి నజీమ్ షాదుర్ బాబా లతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ పండుగ సందర్భంగా వైయస్సార్ గార్డెన్ లోముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు.

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –రంజాన్ వేడుకల్లో భాగంగా ఈరోజు భువనగిరి పట్టణంలోని వైయస్సార్ గార్డెన్ లో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి స్వాగతం పలికిన నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు చామన్ కుమార్ రెడ్డి యువజన రాష్ట్ర అధ్యక్షుడు హేరే కార్ శ్రీను సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య పట్టణ నాయకులు హేరే కార్ రమేష్ సుబ్బురు సిద్దేశ్ సిల్వర్ నర్సింగ్ రావు ఎండి కరీం గుమ్మడల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : కటికల బాలకృష్ణ

జనసముద్రం న్యూస్, మార్చి 28 , కారంపూడి.



కారంపూడి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు అభిమానులకు పట్టణ టిడిపి అధ్యక్షుడు కటికల బాలకృష్ణ 43వ టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కారంపూడి పట్టణంలోని ఎన్టీఆర్ బొమ్మ సెంటర్లోని విగ్రహం వద్ద ఉదయం 11 గంటలకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగును. కావున ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా బాలకృష్ణ కోరారు.




## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం సంతోషదాయకం, తాసిల్దార్ పున్నం చందర్

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, శుక్రవారం, మార్చి 28:– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ను శుక్రవారం బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ పొన్నం చందర్ మాట్లాడుతూ.... ముస్లింలు రంజాన్ నెల అంతా కఠినమైన ఉపవాస దీక్షను పాటించి ఇఫ్తార్ విందుతో విరమింప చేయటం చాలా గొప్ప కార్యమని, రంజాన్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం సంతోషదాయకం, వారికి అల్లా ఆశీస్సులు ఉండాలనికోరుతూ ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ మధుబాబు, విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య మాట్లాడుతూ... రంజాన్ ఇఫ్తార్ విందు మతసామరాష్ట్యానికి ప్రతీక అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్య సంఘం మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు , పైడిపల్లి కిషోర్ ,సిపిఎం, టిడిపి, సిపిఐ అధ్యక్షులు సురేష్ , రావుట్ల సత్యనారాయణ, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యలగూడెం మండలం

## ఎర్రం పేట గ్రామంలో వివాహిత ఆత్మహత్య

జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్,



మార్చి 28, ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, ఎర్రంపేట గ్రామానికి చెందిన ఓ వివాహిత అదే పంచాయతీ పరిధిలోని గంగవరం గ్రామానికి చెందిన వివాహితుడైన ఓ యువకుడు ఇద్దరు ఒకరికొకరు ప్రేమించుకున్నట్లు తెలిసింది. అప్పటికే వివాహితకు ఒక భర్త,కుమార్తె ఉండగా తమ ప్రేమను పెద్దలు అంగీకరించారని మహిళ, యువకుడు ఇద్దరు ఆత్మహత్యకు చేసుకోవాలనుకున్నారు. ఈనేపథ్యంలో ఇరువురు పురుగుమందు తాగి బలవన్మరణానికి పూనుకున్నారు. అయితే యువకుడు వివాహిత అయిన మహిళకు ముందుగా పురుగు మందు పట్టించాడు. ఆమె మందు ప్రభావంతో కొట్టుమిట్టాడుతుండడాన్ని చూసి భయపడి అక్కడ నుంచి పారిపోయాడు. వివాహితను జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మరణించింది. దీంతో వివాహిత బంధువులు ఆందోళనకు దిగారు.



## చింతలపూడి నియోజకవర్గ ఇంచార్జ్ కంభం విజయరాజు

## చింతలపూడి పట్టణంలో పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి28

ముస్లిం పెద్దల సమక్షంలో జరిగిన ఇఫ్తార్ విందులో ముస్లిం పెద్దలతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగిందిఈ కార్యక్రమములు ఆయనతో పాటు పలువురు నాయకులు పాల్గనడం జరిగిందిఎంపీపీ రాంబాబు నాయక్, జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షులు బొడ్డు వెంకటేశ్వర్రావు, జిల్లా వైసీపీ ప్రచార విభాగం అధ్యక్షులు చిలుకూరి జనారెడ్డి, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు చండీప్రియ, కొప్పుల నాగేశ్వరరావు ఎం దుర్గారావు, రామరాజు నాయక్, జామియా మస్జిద్ అధ్యక్షులు ఎండి రహీం, ప్రధాన కార్యదర్శి ఎం డి జిలాని, ఖాజా మొయినిద్దీన్, ఎండి అక్బర్ అలీ, పాల్గొన్నారు. ఒకప్పుడు సవరణ చట్టాన్ని అడ్డుకోవాలని కోరుతూ ముస్లిం మైనార్టీ సోదరులు విజయ రాజుకు వినతి పత్రం చేశారు



## ముఖ్యమంత్రి చిత్రపటానికి

## గిరిజన సంఘం నాయకుల పాలాభిషేకం

వెల్దండ,మార్చ్,29(జనసముద్రం న్యూస్)

లంబాడీలు మాట్లాడే గౌర్ బోలి భాషను రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలని రాష్ట్ర శాసనసభలో ఆమోదానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్ర పటాలకు శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీశైలం హైదరా బాద్ ప్రధాన రహదారిపై గిరిజన సంఘం నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు మోతిలాల్ నాయక్ మూడవత్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు బాణా వత్ శంకర్ నాయక్ లు మాట్లాడారు.. లంబాడి భాషను రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలని శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసిన ముఖ్యమంత్రి కి జీవితాంతం లంబాడ బిడ్డలు రుణపడి ఉంటారని అన్నారు. శాసనసభలో చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి గౌర్ బోలి భాషను 8 వ షెడ్యూ ల్లో చేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కార్డు రామ్ అరుణ్ నాయ క్ నర్సింగ్ నాయక్ గోపాల్ నాయక్ భక్యా నాయక్ సుధీర్ నాయక్ రఘునాయక్ రవి నాయక్ లాలూ నాయక్ జయరాం నాయక్ సాల్య నాయక్ ఛంద్యా నాయక్ పంతు నాయక్ మణిపాల్ నాయక్ కీమ్య నాయక్ గోపాల్ నాయక్ చందు నాయక్ సీత్య నాయక్ విజయ్ నాయక్ లక్ష్మణ్ నాయక్ రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్

వెల్దండ,మార్చ్,29(జనసముద్రం న్యూస్)వెల్దండ మండల పరిధిలోని మర్రి గుంత తండాలో నూతనంగా నిర్మిస్తున్న ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి కుప్పగండ్ల మాజీ సర్పంచ్ సింగల్ విండో డైరెక్టర్ మోక్తాల శేఖర్ 10 వేల రూపా యల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భం గా శేఖర్ మాట్లాడారు..ఉమ్మడి కుప్పగండ్ల గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటలో ఉండి సహాయ సహకారాలు అందజే స్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు చందులాల్ చందర్ గోపి నాయక్ బొజ్జ నాయక్ జయేందర్ పంతు రామ్ సింగ్ రవి మణిపాల్ తావూరియా నాయక్ తండవాసులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించాలి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

### జై బాపు జై భీమ్ జై సంవిదన్ ఎల్కతుర్తి మండల సన్నాక సమావేశం లో సభ అధ్యక్షత వహించిన ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి,

జనసముద్రం న్యూస్ హన్మకొండ మార్చి 28:

దేశంలో మతాన్ని అడ్డుపెట్టుకొని బీజేపీ పార్టీ,నాయకులు రాజకీయాలు చేస్తున్నారని,ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి అన్నారు.శుక్రవారం రోజున ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాల్ లో జరిగిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశ కార్యక్రమం నిర్వహించారు అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ పిలుపు మేరకు ఏప్రిల్ రెండు తారీఖు నుండి గ్రామ స్థాయి పాదయాత్రకు శ్రీకారం చుట్టారని దీంట్లో ప్రతీ కార్యకర్త పాల్గొనాలని పిలుపునిచ్చారు.పార్లమెంటు,బయట బీజేపి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందని దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు దేశంలో రాజ్యాంగాన్ని నాటి నుండి నేటి వరకు పరిరక్షించేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి తో పాటు పీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు సుఖినే సంతాజి ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గొర్రె మహేందర్ కాంగ్రెస్ పార్టీ సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు.యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మంద సుమన్ గౌడ్.యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ డైరెక్టర్ ముప్పు మహేందర్ కాంగ్రెస్ పార్టీ ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాక రమేష్ యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అంబాల స్వామి కిసాన్ సేల్ మండల అధ్యక్షులు పెండ్యాల తిరుపతి



బాపూరావు,అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు,శ్రీను,రవీందర్, భాస్కర్, రమేష్, రమేష్,శ్రీధర్ రావు యూత్ నాయకులు,భీమ్,వినయ్, నితిన్, ప్రదీప్,సందీప్,బలరాం తదితరులు పాల్గొన్నారు,

## 6 అంతస్తుల భవనం కూలిన సంఘటనలోమృతిచెందిన బాధిత కుటుంబాలను పరామర్శించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

జన సముద్రం న్యూస్ మార్చి 28 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలంనిన్న అసెంబ్లీ సమావేశాలు ముగించుకొని భద్రాచలం చేరుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శుక్రవారం రాత్రి సంఘటనా స్థలాన్ని సందర్శిం చారు. మృత్యువాత పడిన కామేష్, ఉపేంద్రల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం ద్వారా వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. భవన నిర్మాణ యజమాని చేసిన తప్పిదం వల్లే భవనం కూలిపోయిందని ఆరోపించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకొని వెళ్లానని. తప్పకుండా నష్టపరిహారాన్ని ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తానని, వారి పిల్లల చదువులకు ఆటంకం లేకుండా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కూలిన భవంతి యజమాని నుండి కూడా బాధితులకు సహాయం అందే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను,పెండింగ్ లో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలి

**బీబీనగర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి**

**కరువు సహాయక చర్యలు చేపట్టాలి**

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.28)

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని,పెండింగ్ లో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని,బీబీనగర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్ ఐ ప్రియాంక కు పలు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేదలకు రేషన్ కార్డులు,ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు,రెట్టింపు పెన్షన్,ప్రతినెలా ప్రతి మహిళకు 2500/- రూపాయలు,ఇంటర్ పైబడిన విద్యార్థినిలకు స్కూటీలు, రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని అన్నారు.బీబీనగర్ లో ఆస్తి పన్ను చెల్లించిన ఇండ్ల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, విజిపి వెంచర్ లో గ్రామపంచాయతీ ఆస్తి నాలుగు ఎకరాల భూమిని విక్ర యించిన వారిపై అందుకు సహకరించిన అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఏడెనిమిది సంవత్సరాలుగా అర్ధాంతరంగా ఆగిపోయిన రుద్రవెల్లి నుండి జూలూరు కు వెళ్లే మూసి పై బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు.బీబీనగర్ లెప్రసీ కాలనీ,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మధ్యన ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ ను జనావాసాలకు దూరంగా తరలించాలని అన్నారు.బీబీనగర్ చెరువులోకి డ్రైనేజీ వాటర్ ను వదలకుండా చర్యలు తీసుకోవాలన్నారు.రాయరావుపేట సర్వే నెంబర్ 178 ప్రభుత్వ భూమిలో ఆ గ్రామానికి చెందిన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి,ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలన్నారు.జమీలాపేట బంధం వద్ద మంచినీటి బోరు



చుట్టూత నిల్వ ఉన్న డ్రైనేజీ వాటర్ ను తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు.రాయరావుపేట సర్వే నెంబర్ 30,31లో గతంలో గొర్ల కాపర్లకు ఇచ్చిన 24 ఎకరాల భూమిలో మట్టి తవ్వకాలను ఆపాలని,అర్ధరాత్రి దొంగ చాటుగా మట్టిని తరలించుకుపోతున్న మట్టి మాఫియా పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాఘవాపురం నుండి ఎర్రబెట్టె తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. వెంకిర్యాల నుండి రాఘవాపురం వెళ్లే రోడ్డులో మూసి కాలువ పై ఉన్న కల్వర్టును మరమ్మతులు చేయాలని అన్నారు. జాతీయ రహదారిపై బీబీనగర్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి అదేవిధంగా గూడూరులో అండర్ పాస్ నిర్మాణం చేయాలని అన్నారు.జిల్లాకే తలమానికంగా ఉన్న ఎయిమ్స్ హాస్పిటల్ లో ఇన్ పేషెంట్ విభాగాన్ని ప్రారంభించి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని అన్నారు. ఎయిమ్స్ హాస్పిటల్ లో ఉద్యోగ నియామకాల్లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని,అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మూసి కలుషిత నీటిని ప్రక్షాళన చేయాలని అందుకోసం బడ్జెట్ లో నిధులు కేటాయించి పంట పొలాలకు నీళ్లు వెళ్లే వద్ద ఎస్టిపి ప్లాంట్లు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో సంగెం మూసి బ్రిడ్జి వద్ద నవంబర్ 8 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన సభలో మాట్లాడిన మాటలకు కట్టుబడి వెంటనే మూసీ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు.రెండు మండలాలను కలిపే మాదారం నుండి సిరివేణికుంటకు వెళ్లే మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని అన్నారు.బీబీనగర్ మండలం నుండి ఘట్కేసర్ మండలానికి తరలించిన ఉమెన్స్



ఆర్మీ డిగ్రీ కళాశాలను తిరిగి మండలానికి రప్పించాలని అన్నారు.బీబీనగర్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు.మండల వ్యవసాయ అధికారి ఆఫీసుకు స్వంత భవనం నిర్మించాలని అన్నారు. మూసీ నీళ్లకు ప్రత్యామ్నాయంగా శామీర్ పేట చెరువును రిజర్వాయర్ చేసి అందులో గోదావరి జలాలను నింపి అక్కడి నుండి బొమ్మలరామారం మండలం మీదుగా బీబీనగర్ మండలానికి సాగు,త్రాగు నీరు అందించాలని అన్నారు.బస్వాపురం రిజర్వాయర్ నుంచి వడపర్తి కత్వను నింపి అక్కడినుండి జైనపల్లి,బీబీనగర్ చెరువులను గోదావరి జలాలతో నింపాలని డిమాండ్ చేశారు.స్వంత భవనాలు లేని అంగన్వాడీ సెంటర్స్ కు అన్నింటికీ స్వంత భవనాలు నిర్మించాలని అన్నారు. పారిశ్రామిక కేంద్రమైన బీబీనగర్ లో ఈఎస్ఐ డిస్పెన్సరీ, లోకల్ ఆఫీసులకు స్వంత భవనాలు నిర్మించాలన్నారు. పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టుటకు యాజమాన్యాలు కట్టుదిట్ట మైన చర్యల కోసం ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మాణం చేసుకోవాలని అన్నారు. పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్,మండల కార్య దర్శివర్గ సభ్యురాలు పొట్ట యాదమ్మ,మండల కమిటీ సభ్యులు రేసు రామచంద్రారెడ్డి, మాదారం శివకుమార్, నాయకులు పంజాల జంగయ్య, కుమ్మరి రాజు,బండ యాదగిరి,గద్దె యాదగిరి,బండ శ్రీనివాస్, పోరుబోతుల గణేష్,చినాల శ్రీశైలం,గజ్జెల ఎట్టయ్య, చినాల సాయిలు, ముసిరిగాని పోచమ్మ,ధరావత్ కిషన్, కట్ట నాగ మణి, కుమ్మ సారమ్మ,కట్ట మంగమ్మ ,లీలావతి ,యశోద, షేక్ జుబేర్,రవి, కాటేపల్లి బాల్ రెడ్డి,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భగవత్ ద్వజాల( జెండాలు) పంపిణీ

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి -భువనగిరి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్థానిక సవర్కా చౌరస్తా లో భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం గారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ నూతన విశ్వస నామ ఉగాది శు భాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఇంటిపైన ఉగాది పండగ రోజు నా ఉదయం 11:05 నిమిషాలకు ప్రతి ఇంటిపైన జెండా ఎగరవేయాలని హిందువుల సాంప్రదాయాలని గౌరవిస్తూ సాంప్రదాయబద్ధంగా ఆనందంగా ఉగాది పండగ జరుపుకోవాలని హిందువుల గొప్పతనాన్ని చాటాలని ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు అందరూ భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవాలని మాట్లాడారులిఈ కార్యక్రమానికి భువనగిరి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ గారు భారతీయ జనతా పార్టీ జిల్లా సీనియర్ నాయకులు చందా మహేందర్ గుప్తా గారు టిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ చిన్న స్వాతి మహేష్ గారు సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి గారు మాట్లాడుతూ ప్రతి ఇంటిపైన ఉగాది రోజు భగవద్వజం (జెండా) ఇంటింటికి ఎగరాలని నూతన సంవత్సర సందర్భంగా మొట్టమొదటిగా మనము చేసే ప్రతీ కార్యక్రమం విజయం కావాలని కోరుకుంటూ కుటుంబ సమేతంగా ఇంటిపైన జెండాను ఎగరవేయాలని మాట్లాడారు కార్యక్రమంలో పచ్చళ్లకట్ట సోమేశ్వర స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ కాలేరు లక్ష్మణరావు గారు బిజెపి సీనియర్ నాయకులు పాదరాజు ఉమా శంకర్ రావు గారు గురుస్వామి బ్రాహ్మణులు ఎన్ వి డి నాగేశ్వర్ భువనగిరి గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శులు బెల్లంకొండ చందు కుంచం రాజ ఉపాధ్యక్షులు కాలియా నాగరాజునామోజు రాజు తాటి పెల్లి రవీందర్ గారు తాడూరి రాజ్ కుమార్ కార్యదర్శులు సాయికిరణ్ కానుగంటి ప్రేమ్ కుమార్ సాయి చరణ్ రత్నాపురం శ్రీరామ్ గౌలికర్ కిషన్ జి ఎంజాల రాంప్రసాద్



బండారు కార్తీక్ సుదగాని ప్రమోద్ కుమార్ కృష్ణ ప్రసాద్ బాల్ రెడ్డి మరియు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం 29 మార్చి,2025

# యువత ఆన్ లైన్ బెట్టింగ్ కు బానిస కావొద్దు

- తల్లిదండ్రులు పిల్లల కదలికలపై నిఘా పెట్టాలి
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జడల యశిల్ గౌడ్



భువనగిరి మార్చి 28
జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –
యువత, విద్యార్థులు ఆన్ లైన్ అక్రమ క్రికెట్ బెట్టింగ్ యాప్ లకు అలవాటు వడి అప్పుల పాలై జీవితాలు నాశనం చేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు,సామజిక వేత్త, జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ అన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్లలో బెట్టింగ్ కు పాల్పడి ఆన్లైన్ గేమ్స్ఆడితక్కువసమయంలోఎక్కువడబ్బులుసంపాదించవచ్చు అన్న భ్రమలో యువత విద్యార్థులు బెట్టింగ్ యాప్స్ కి బానిసలుగా మారి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా పెట్టి తప్పుడు మార్గంలో పయనించకుండా జాగ్రత్త వహించాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలపై కోటి ఆశలతో రెక్కలు ముక్కలు చేసుకుని ఉన్నతమైన విద్యలు చదివించి ఉద్యోగాలలో స్థిరపడతారని ఆశతో ఉన్నారని అలాంటి గొప్ప తల్లిదండ్రుల ఆశలు నిరాశ చేయవద్దని తెలిపారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు



జనసముద్రం న్యూస్ మార్చి 29 హుజూర్నగర్ నియోజకవర్గం
శుక్రవారం హుజూర్నగర్ పెన్షనర్ల కార్యాలయంలోపెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అధ్యక్షుడు చెన్న సోమయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞాపన పత్రాలు సమర్పించిన ఆర్థిక పరిస్థితి బాగాలేదనే నెపంతో సమస్యను దాటవేస్తున్నారని ఆరోపించారు. పి.ఆర్.సి పెండింగ్ లో ఉన్న డిఏ లు తదితర సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదన్నారు. పెన్షనర్ల సమస్యలు పలువురు మంత్రుల దృష్టికి కూడా తీసుకొచ్చినట్టు తెలిపారు. పెన్షనర్ల సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉండటం గర్వకారణం అన్నారు. మార్చి నెలలో జన్మించిన వారికి, రాష్ట్ర స్థాయిలో క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలను సత్కరించారు. ఇన్వర్టర్ కావలసిన 22,222/- రూపాయలను ఇచ్చిన పెన్షనర్ రాధా దుర్గ, మూర్తి దంపతులను, ఈ నెల భోజన వసతి కల్పించిన విజయ మేరీ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేరేడు చర్ల సంఘం అధ్యక్షుడు పూర్ణచంద్రారెడ్డి, వీరారెడ్డి, చంద్రశేఖర్, కెవిఎన్ మూర్తి, దేవదానం, నారపరాజు వెంకటేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి,ధర్మోరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసిసి, పీసీసీ పిలుపు మేరకు జై బాపు జైభీం జై సంవిధాన్ ముఖ్య కార్యకర్త సమావేశం..






జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
ఏఐసిసి, పీసీసీ పిలుపు మేరకు జై బాపు జైభీం జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్య క్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ఈ కార్యక్రమ ఇంఛార్జి బొజ్జ సంధ్య రెడ్డి ముఖ్యఅతిథిలుగా హాజరైయ్యారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడంమేలక్ష్యంగాఈకార్యక్రమంనిర్వహిస్తున్నామన్నారు .పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెడ్కర్ గారిని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు.గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు.గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.నేడు పేద బలహీన వర్గాలప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబుల్ ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు అంబెడ్కర్ గాంధీ పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనల తో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు.

# చీకటిమామిడిలో శ్రీ తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎలిమినేటి సందీప్ రెడ్డి,బూడిద బిక్షమయ్యగౌడ్,చింతల వెంకటేశ్వర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.28)
జనసముద్రం న్యూస్
బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో శ్రీ తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవంలో పాల్గొని,స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బల్రామ్,మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్,మాజీ సర్పంచులుశ్రీనివాస్,రాజన్నాయక్,పశ్య నాయక్,శ్రీశైలం,భరత్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫ, దుస్తుల పంపిణీ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 28
మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 21వ వార్డులో మహ్మద్ ఖజా బాబు ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా లక్ష రూపాయల తోఫ, చీరలు రెండు వందల మంది పేద ముస్లిం మహిళలకు పంపిణీ చేశారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ముస్లిం ఇంట్లో పండగ ఘనంగా నిర్వహించుకోవాలని పంపిణీ చేశాము. ఈ తోఫ ప్రతి ఒక్క పేద మహిళలకు ఇవ్వడంతో అల్లా మాకు ఎంతో సంతోషాన్ని ఆనందాన్ని ఇచ్చాడని , తోఫ పొందిన ప్రతి పేద మహిళలు దీవెనలతో ప్రతి సంవత్సరం ఇలా పంపిణీ చేయడం ద్వారా మాకు ఎంతో ఆనందాన్నిస్తుందని అలాగే ఖాజా బాబు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఒక్కరిని తన వంతు సాయంగా పేదలకు సహాయం చేశానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఖలీల్ వాజిద్ యూసుఫ్ సాదిక్ రఫీ షఫీ ఈనా ఇమామ్ ఖలీం షబ్బీర్ జావీద్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# మ్యాథ్స్ ఒలంపియాడ్ లో జీనియస్ విద్యార్థులకు బంగారు పతకాలు అందజేత




జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –
యద్రాద్రి భువనగిరి జిల్లా కేంద్రం
పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులో దాగి ఉన్న ప్రతిభ వెలికి వస్తుందని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. జనవరి మాసంలో ప్రకటించిన ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల ఫలితాలలోపాఠశాలకుచెందిన29మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్వాహకులు అందజేసిన గోల్డ్ మెడల్స్ ప్రశంస పత్రాలు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి చైర్మన్ పడాల శ్రీనివాస్ డైరెక్టర్ తోట శ్రీధర్ విద్యార్థులకు అందజేసి అభినందించారు అనంతరం కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్థాయిలో జరిగే ఇలాంటి పోటీ పరీక్షల్లో మా పాఠశాల విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి లెవల్లో నుండి రెండో లెవెల్ లో ఎంపికై అట్టి పోటీల్లో కూడా మంచి ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు విద్యను బోధిస్తు అన్ని రంగాలలో వారిని ముందుకు తీసుకెళ్తున్న మనీ అన్నారు ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి స్వర్ణలత ఏవో గోపగోని రవి ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారుమ్యాథ్స్ ఒలంపియాడ్ లో జీనియస్ విద్యార్థులకు బంగారు పతకాలు పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులో దాగి ఉన్న ప్రతిభ వెలికి వస్తుందని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి అన్నారు జనవరి మాసంలో ప్రకటించిన ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల ఫలితాలలో పాఠశాలకు చెందిన 29 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్వాహకులు అందజేసిన గోల్డ్ మెడల్స్ ప్రశంస పత్రాలు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి చైర్మన్ పడాల శ్రీనివాస్ డైరెక్టర్ తోట శ్రీధర్ విద్యార్థులకు అందజేసి అభినందించారు అనంతరం కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్థాయిలో జరిగే ఇలాంటి పోటీ పరీక్షల్లో మా పాఠశాల విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి లెవల్లో నుండి రెండో లెవెల్ లో ఎంపికై అట్టి పోటీల్లో కూడా మంచి ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు విద్యను బోధిస్తు అన్ని రంగాలలో వారిని ముందుకు తీసుకెళ్తున్న మనీ అన్నారు ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి స్వర్ణలత ఏవో గోపగోని రవి ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం.





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –
భువనగిరి పట్టణ కాంగ్రెస్ యొక్క జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమాన్ని బోనగిరి పట్టణంలోని షాదీఖానాలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగినపట్టణకాంగ్రెస్ సమావేశానికి ముఖ్యఅతిథిగా జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమ బోనగిరి నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జ సంధ్య రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలను ఉద్దేశించి ఇన్చార్జి బుద్ధ సంధ్యారెడ్డి మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్రం నుండి నేటి వరకు జరుగుతున్న రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని నేడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ పెద్దలైన నరేంద్ర మోడీ అమిషాలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకమైనటువంటి కార్యక్రమాలు చేపలతో మాట్లాడుతూ ఈ దేశం వెనకబడడానికి కారణమే కాంగ్రెస్ పార్టీ అని చెప్పి చెబుతూ అలాగే రాజ్యాంగాన్ని మార్చాలి రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్చర్ కూడా చేంజ్ చేయాలని సంకల్పంతో మనువాదుల ఉన్నారని ఆయన జై బాబు అంటే ఈ దేశ స్వాతంత్ర సమరంలో మహాత్మా గాంధీ ఏ రకమైనటువంటి పాత్ర వహించారు ఈ దేశంలో 200సంవత్సరాలపాటునిరంకుశంగా పరిపాలించిన బ్రిటిష్ వారిని ఈ దేశం నుండి అహింసా పద్ధతిలో ఉద్యమం చేసి ఈ దేశానికి స్వాతంత్రం సాధించిన మహాత్మా గాంధీ గారి గురించి అవార్కులు చవాకులు మాట్లాడుతూ ఈ గాంధీ ఈ దేశానికి ఏం చేశారు అని చెప్పి సావర్కర్ సిద్ధాంతంలో పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ మనువాదులు మహాత్మా గాంధీని చిన్నగా చేస్తూ మాట్లాడుతూ మహాత్మా గాంధీ వల్ల ఈ దేశానికి చాలా నష్టం జరిగిందని చెప్పి విద్యార్థులకు యువకులకు సమావేశాలు పెట్టి చెప్పి గాంధీ అంటే ఈ దేశ వ్యతిరేకి అని చెప్పి బ్రీడ్ చేయాలనే ఆలోచనతో ఉన్నారు అటువంటి వాటిని తిప్పికొట్టాలని అన్నారు అలాగే జై భీమ్ అంటే ఈ దేశాన్ని వదిలేసి వెళ్లిన బ్రిటిష్ వారు నుండి మనము తీసుకున్న తర్వాత ఈ దేశం ఏ రకంగా ఉండాలి ఎట్లా ఉండాలి అభివృద్ధి కార్యక్రమాలు ఏం చేసుకోవాలి ప్రణాళికలు ఎట్లా రూపొందించాలని చెప్పి బాబాసాహెబ్ అంబేద్కర్ గారి నేతృత్వంలో ఒక కమిటీ ఏర్పడి రాజ్యాంగాన్ని లిఖించడం జరిగింది అట్టి రాజ్యాంగాన్ని మార్చాలని చేస్తా ఉన్నారు గత పార్లమెంటు సమావేశాలలో మోడీ అమిత్ షా డైరెక్టుగా రాజ్యాంగాన్ని మార్చే ఆవశ్యకత చాలా ఉంది అని చెప్పి అనడాన్ని ఈ భారత దేశ హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల తాడిత పీడిత ప్రజలందరూ కలిసి ఏక కంఠం తో నినదించి ఈ మనువాద ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని చెప్పి నివ్వాలని ఈ దేశంలో ఉన్న సెక్యులర్ వాదులు కాంగ్రెస్ వాదులు అందరు కూడా తప్పు జరిగింది. జై సంవిధాన్ ఈ రాజ్యాంగం యొక్క విధులు విధానాలు మన యొక్క హక్కులు ఏ రకంగా ఉండాలి ఎట్లా ఉండాలి ఈ దేశాన్ని ఎట్లా ముందుకు తీసుకుపోవాలని ఆలోచన చేస్తున్న రాజ్యాంగాన్ని కూడా మార్చాలని ప్రయత్నాన్ని చేస్తూ ఈ దేశంలో రిజర్వేషన్లు ఎత్తి వేయాలని తోటి కేంద్ర ప్రభుత్వం ఉందని ఇట్టి చర్యలు అన్నిటిని కూడా మనమందరం ఏకకంఠంతో వ్యతిరేకించాలని బొజ్జ సంధ్య రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ పిసిసి మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ పోతంశెట్టి వెంకధర్లు,సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు,బెండ శ్రీకాంత్ ,పడిగెల ప్రదీప్ జిట్ట వేణుగోపాల్ రెడ్డి వెంకట్ నాయక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కావ్య స్వాతి మరియు శిరీష భువనగిరి వెంకటరమణ గుర్రాల శ్రీనివాస్ ఎండి సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్య పట్ల సీఎం కపట ప్రేమ టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 28
మహబూబాబాద్ జిల్లా లో ప్రభుత్వ విద్యారంగం పట్ల ముఖ్యమంత్రి వ్యాఖ్యలు మాటలు కోటలు దాటుతున్నాయి కానీ ఆచరణ గడప దాటడం లేదన్న సామెతను గుర్తు చేస్తున్నాయని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ అన్నారు. ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా అవి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా విద్యార్థుల సంఖ్య, విద్యా నాణ్యత ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి, అందులో సగం అంటే 7 శాతం మాత్రమే కేటాయిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మాటల్లో మాత్రమే విద్యారంగం పై ప్రేమను ఒలకబోయకుండా ఆచరణలో చిత్తశుద్ధి ఉండాలని హితవుపలికారు. ప్రైవేట్ విద్యా సంస్థలను నిర్వహిస్తూ, ప్రైవేట్ విద్యను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య బలోపేతం గురించి మాట్లాడి ఏం ప్రయోజనమని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో 5 తరగతులల్లో 18 సబ్జెక్టులను ఒకరు లేదా ఇద్దరు టీచర్లు బోధించడమే పూర్తి స్థాయి విద్యా ప్రమాణాలుసాధించలేకపోడానికి ప్రధాన కారణమని ముఖ్యమంత్రి కి తెలియదా, ఇది తెలుసుకోవడానికి చర్చలు, పరిశోధనలు అవసరమా అని అన్నారు.
పెరిగిపోయిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా ప్రభుత్వ లెక్కల ప్రకారమే మంజూరు చేయాల్సిన డీఏ, పీఆర్సీ లను మంజూరు చేయకుండా నెల జీతాలు ఇవ్వడమే గొప్ప అని, అది కూడా ఒకటో తేదీన ఇవ్వడం మహా ఘనత అని ప్రచారం చేసుకోవడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులోఇవే వ్యాఖ్యలతో ఎన్నికల్లో పాల్గొనగలరా అని ప్రశ్నించారు.
విద్యారంగంపై ముఖ్యమంత్రి మాట్లాడిన మాటల్లో చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో కామన్ స్కూల్ విధానాన్ని అమలుచేసిఉపాధ్యాయుల,ఉద్యోగుల,ప్రజాప్రతినిధులపిల్లలందరినిఒకే బడిలో చదివిస్తే ప్రభుత్వ బడులు వాటంతటఅవేబాగుపడతాయని అన్నారు.
ంచేయాల్సిన పనులు చేయకుండా మొసలి కన్నీరు కారిస్తే మార్పు రాదని అన్నారు.
ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్, వివిధ మండలాల బాధ్యులు విద్యాసాగర్, లింగారెడ్డి, ఏ. గోవర్ధన్, కార్తీక్, మోహన్, మురళి పాల్గొన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాలతో మంచి ఆలోచన విధానం పెంపొందుతుంది.కొప్పు కృష్ణ



వెల్దండ,మార్చ్,29(జనసముద్రం న్యూస్)
కడ్తాల్ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ఆవరణలో కొప్పు కృష్ణ ఆధ్వర్యంలో కీర్తిశేషులు కొప్పు లక్ష్మమ్మ గారి జ్ఞాపకార్థంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం. జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అమ్మానాన్నలైన కొప్పు లింగయ్య వసంతగార్ల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. సమాజానికి మనము ఏదో మంచి చేయాలని ఉద్దేశంతో అదేవిధంగా కీర్తిశేషులు లక్ష్మమ్మ గారు జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేసే భాగ్యం నాకు కలిగిందని మాట్లాడటం జరిగింది.. యొక్క కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి దశరథ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా గారు, కడ్తాల్ మాజీ సర్పంచ్ ఎల్లన్ రెడ్డి గారు, మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్ రెడ్డి , టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాల పరమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యట నరసింహా,జోగు వీరయ్య, యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిఖ్యా నాయక్, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రామకృష్ణ, టిఆర్ఎస్ నాయకులు మంగళపల్లి నరసింహా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్, మాజీ ఎంపిటిసిలు గురిగల్ల లక్ష్మయ్య,చేగూరి వెంకటేష్, మాజీ సర్పంచ్ హరిచంద్ర నాయక్, మాజీ ఉపసర్పంచ్ వినోద్, మాజీవార్డు సభ్యులు గురిగల్ల రామచంద్రి ,కుమార్ మంకీ శ్రీను, హెచ్ఆర్ మహేష్, యువజన నాయకులు బొల్గం నరేష్, కాలె వెంకటేష్, ఒగ్గు మహేష్ , క్యామా రాజేష్, ఎండి ఇమ్రాన్,గుడెపు మహేష్ ,కంబాలపల్లీ అంజి ,హీరా నాయక్ ,సురేష్, నాగార్జున ,తుప్పరీ మహేష్ , భాను, క్యామా మహేష్,శ్రీకాంత్,శివ,రామకృష్ణ ,రాఘవ,నిఖిల్,వంశి,కర్ణకర్,రాజు,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

# పంజాబ్ రైతులపై పంజాబ్ ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వం పెట్టిన కేసులు అన్నిటిని ఎత్తివేయాలినీ రాస్తారోకో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 28

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఎస్కేయం డిమాండ్ పంజాబ్ రైతులపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పంజాబ్ లోని ఆమ్ ఆద్మీ ప్రభుత్వం పెట్టిన కేసులన్నిటి ని ఎత్తివేయాలని మోడీ ప్రభుత్వం పంజాబ్ లోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం రెండు కూడా కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు భారత రైతాంగాన్ని తీవ్ర నష్టానికి గురిచేస్తూ భారతదేశ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షోభానికి నెట్టి వేయడం ను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మహబూబాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ సెంటర్ లో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడం జరిగింది

కార్యక్రమానికి సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ కామ్రేడ్ గుజ్జు దేవేందర్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి కోశాధికారి కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు ఏ ఐ పి కే యు



రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ చిన్న చంద్రన్న ఏఐకేఎంఎస్ రా జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సనప పొమ్మయ్య ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మేక వీరన్నలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పంజాబ్ రాష్ట్రంలోని ఆమ్ ఆద్మీ ప్రభుత్వం రెండు కూడా కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని కట్ట బెట్టడానికి మూడు నల్ల చట్టాలను పార్లమెంటులో రద్దు చేస్తామని ప్రకటించిన బిజెపి ప్రభుత్వం రైతాంగాతో చర్చలు జరిపి కనీస మద్దతు ధర ఇస్తామని రైతు రుణ విముక్తి చట్టాన్ని తీసుకొస్తామని కేంద్ర విద్యుత్ సొవర్ణ బిల్లును రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నేటికీ అమలు చేయకుండా రైతాంగాన్ని మరోసారి మోసం చేయడానికి మూడు నల్ల చట్టాలను మరో రూపంలో దొడ్డి దారిన భారత నూతన వ్యవసాయ మార్కెట్ చట్టాన్ని కొత్తగా తీసుకురావడం అంటే కార్పొరేట్ శక్తులకు రైతుల శ్రమను దోచిపెట్టడా నికి అని వారు విమర్శించారు వారు రూపొందించిన విధి విధానాల్లోనే బహిరంగ కనబడుతుందని వారు కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా దుయ పడ్డారు ఇప్పటికైనా యావత్ భారత దేశ రైతాంగం చేస్తున్న పోరాటా లను అర్థం చేసుకొని వ్యవసాయ రంగాన్ని కాపాడు వలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు ఉద్యమ సందర్భంగా రైతాంగం పై పెట్టిన కేసులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నిటిని బేసరత్తుగా ఎత్తివేయాలని ధ్వంసం చేసిన ట్రాక్టర్లకు టెంట్లకు నష్టపరిహారం చెల్లించాలని పోలీసులు చేసిన లాఠీచార్జిలో టియార్ గ్యాస్ రబ్బర్ బుల్లెట్లతో తీవ్ర దెబ్బలు తగిలిన రైతులందరికీ నష్ట పరిహారము చెల్లించాలని వారికి మెరుగైన వైద్యం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభ కు ముందస్తు ఏర్పాట్లు

జనసముద్రం న్యూస్ హన్మకొండ మార్చి 28:
బాలసముద్రం – భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం

**మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...**

తెలంగాణ ప్రజల 60 ఏండ్ల కలను సాకారం చేసింది టీఆర్ఎస్, బీఆర్ఎస్ పార్టీ
ఒకే ఒక్కడిగా మొదలైన కేసీఆర్ తెలంగాణ కోసం తెగించి కొట్లాడారు
త్యాగాలు పోరాటాల ద్వారా తెలంగాణను సాధించిన నేత కేసీఆర్
25 ఏండ్ల పాటు ప్రజల ఆకాంక్షల మేరకు బీఆర్ఎస్ పార్టీ పని చేసింది
14 ఏండ్ల పాటు తెలంగాణ కోసం కొట్లాడాం
10 ఏండ్ల పాటు కేసీఆర్ నేతృత్వంలో నూతనంగా ఏర్పడిన తెలంగాణను దేశంలోనే నెంబర్ 1 గా నిలిపారు
దేశాన్ని తెలంగాణ వైపు చూసేలా చేసిన నాయకుడు కేసీఆర్
స్వరాష్ట్ర ఉద్యమ సమయంలో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం అంతా తిరిగి ఈ ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రజల అభీష్టం మేరకు పని చేయడం జరిగింది
ఏప్రిల్ 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో లక్షలాది మందితో సభ నిర్వహించనున్నాం.

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...**



ఉమ్మడి వరంగల్ జిల్లా లో 25 ఏండ్ల సభ నిర్వహించేందుకు నిర్ణయించిన కేసీఆర్ కి కృతజ్ఞతలుఎల్కతుర్తి మండల కేంద్రంలో 1200 ఎకరాల్లో సభ నిర్వహించేందుకు స్వచ్ఛందంగా రైతులు వారు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు, వారి కృతజ్ఞతలు
సభకు వచ్చే ప్రజల అందరికీ తాగునీరు, మజ్జిగ,ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నాం
సభ కోసం అన్ని అనుమతులు కోసం అప్లై చేయడం జరుగుతోంది

**మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ బాబు మాట్లాడుతూ....**

25 ఏండ్ల సభ నిర్వహించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాం.
రాష్ట్రం నుంచి వచ్చే ప్రజలందరికి అసౌకర్యం కలగకుండా చూస్తాం
వాలంటీర్లను ఇప్పటికే తీసుకోవడం జరిగింది
వాహనాలు, ఇతర పార్కింగ్ స్థలాలను గుర్తించడం జరిగింది

**మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ...**

తెలంగాణ కోసంమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్
25 ఎండ్లు తెలంగాణ కోసం, తెలంగాణ ప్రజల కోసమే పని చేసిన పార్టీ మాది, మా నాయకుడు కేసీఆర్
మరో 25 ఏండ్ల కోసం మార్గనిర్దేశం చేసేందుకు సభ పెడుతున్నాం.

**మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ...**

తెలంగాణ ప్రజల అభీష్టం మేరకు నడిచే పార్టీ బీఆర్ఎస్
పార్టీ 25 ఏండ్ల పండుగను అందరం కలిసి విజయవంతం చేస్తాం

**మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయయ మాట్లాడుతూ...**

తెలంగాణ ప్రజల కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్
కేసీఆర్ గారి లక్ష్యం తెలంగాణ, సాధించిన తెలంగాణ అభివృద్ధి పథంలో నిలిపిన నేత కేసీఆర్

**ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...**

ఏప్రిల్ 27న లక్షలాది మంది ప్రజలు, పార్టీ శ్రేణుల మధ 25 ఏండ్ల బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ పండుగను ఘనంగా నిర్వహించనున్నాం.
ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాలకు అనువుగా ఉండే ఎల్కతుర్తి వద్ద సభను నిర్వహించన్నాం సభను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నాం.

# కోటి రూపాయలు పైనే విలువైన గంజాయి దహనం





మహబూబాబాద్ జిల్లా. ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 28

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా సీజ్ చేయబడిన ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల రూపాయలు (1,28,29,400/-) విలువైన 513 కేజీ 176 గ్రాముల గంజాయిని మహబూబాబాద్ జిల్లా పోలీసులు ధ్వంసం చేశారు.

కాకతీయ మెడిక్లీన్ ఏజెన్సీ, ఊర్సుగుట్ట, హన్మకొండలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ మరియు మాధకాద్రవ్యాల నిరోధక శాఖ ఆదేశాలమేరకు డ్రగ్ డిస్పోసల్ కమిటీ సభ్యుల సమక్షంలో గంజాయి దహనం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ గంద్రతి మోహన్,టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, గూడూరు సీఐ సూర్య ప్రకాష్, మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్,మరిపెడ సీఐ రాజకుమార్, అధికారులు పాల్గొన్నారు.జిల్లా వ్యాప్తంగా పోలీసులు గత కొంతకాలంగా చేపట్టిన విస్తృత తనిఖీల్లో పట్టుపడి 9 కేసులలో స్వాధీనం చేసుకున్న గంజాయిని జిల్లా మద్దకద్వావ్యాల నిరోధక చట్టం నిబంధనల ప్రకారం ధ్వంసం చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...

మహబూబాబాద్ జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని,యువతను డ్రగ్స్ మాయలోకి దూరనీయకుండా అవగాహన కార్యక్రమాలు, కఠినమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

ఎవరైనా మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం గురించి సమాచారం అందిస్తే ఆ వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# రౌడీ షీటర్లకు భువనగిరి ఏసిపి రాహుల్ రెడ్డి కఠిన హెచ్చరిక



యాదాద్రి భువనగిరి జిల్లా
(మార్చి. 28)జనసముద్రం న్యూస్

భువనగిరి ఏసిపి రాహుల్ రెడ్డి ఐపీఎస్ నేతృత్వంలో భువనగిరి డివిజన్‌కు చెందిన భువనగిరి టౌన్,బీబీనగర్,భువనగిరి రూరల్, బొమ్మలరామారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని రౌడీ షీటర్లను భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్‌లో హాజరయ్యేలా చేయించారు. ఈ సందర్భంగా ఏసిపి రాహుల్ రెడ్డి వారిని కౌన్సెలింగ్ ఇచ్చి,ఏ విధమైన క్రిమినల్ లేదా సమాజ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకూడదని కఠినంగా హెచ్చరించారు.

చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై ఫిర్యాదులు నమోదు చేయడంతో పాటు,అవసరమైతే ప్రివెంటివ్ డిటెన్షన్ (పిడి) యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అదనంగా,మంచి ప్రవర్తన కనబరిచే వ్యక్తుల పేర్లను రౌడీ షీట్ నుండి తొలగించే అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ఏసిపి తెలిపారు. పోలీస్ స్టేషన్లలో ఉన్న రికార్డులను ఆయన స్వయంగా పరిశీలించి,రౌడీ షీటర్లు,డ్రగ్ పెడ్లర్లు,అనుమానిత వ్యక్తులపై కఠిన నిఘా పెట్టాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు (ఎస్ హెచ్ ఓ లకు) దిశానిర్దేశం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసిన ఎమ్మెల్యే జారే



జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
అశ్వారావుపేట నియోజకవర్గం

హైదరాబాద్, తెలంగాణ సెక్రటేరియట్. ముఖ్యమంత్రి కార్యాలయంలో, సీఎం రేవంత్ రెడ్డి ని రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణం సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేజరేఆదినారాయణకలసిఅశ్వారావుపేటనియోజకవర్గంలోశాంతి, భద్రతలుమరింతమెరుగుపరచడం కొరకు 5 మండలాలను కలిపి నియోజకవర్గపరిధిలోడీస్పీకార్యాలయంఏర్పాటు.

ప్రస్తుతమున్న అశ్వారావుపేట, దమ్మపేటమండలాలసీఐ. కార్యాలయం కొనసాగించాలని అలాగే నూతనంగా చంద్రుగొండ, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, మండలాల పరిధిలో సీఐ. కార్యాలయం ఏర్పాటు, కు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి జాతరలో కోలాట నృత్య ప్రదర్శన

జనసముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం, వినాయకపురం గ్రామంలో ఏం చేసి ఉన్న శ్రీశ్రీశ్రీ చిలకల గండి ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవంలో భాగంగా 5 రోజులు జాతర నిర్వహించిన సందర్భంగా. కోలాటం గురువు అచ్యుత పండు ఆధ్వర్యం లో శ్రీ పవన పుత్ర కోలాట భజన మండలి (వినాయకపురం) సీతారామ కోలాట భజన బృందం (తిరుమకుంట ),అభయంజనేయకోలాటభజన మండలి (నారాయణపురం), శ్రీ రాజరాజేశ్వరి కోలాట బృందం (మామిళ్లవారి గూడెం),పూర్ణ ప్రజ్ఞ కోలాట బృందం (మల్కారం), శ్రీ వెంకటదుర్గ (ఆసుపాక) వారిచే కోలాట ప్రదర్శనలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి అలంకరణతో త్రిసులం పట్టుకొని వేసిన నృత్యం పలువురిని ఆకట్టుకుంది. ఈ కోలాట నృత్యం పలువురు ప్రశంసించారు.



# పెద్ద కర్మ (తెర్వీ) కార్యక్రమానికి హాజరైన ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ భారత్ చవాన్ నేతవత్ రాందాస్ నాయక్



ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ మార్చి 27 ఉట్నూర్ మండలంలోని కొమ్ముగూడ గ్రామానికి చెందిన ఆడే భీంజి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో తెర్వి కార్యక్రమం శుక్రవారం స్వగ్రామం కొమ్ముగూడ గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ లంబాడా జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు నేతవత్ రాందాస్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భారత్ చవాన్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తూ 2 నిమిషాల పాటు శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాధవ్ ప్రశురాం, జాధవ్ బాపురావు, బాణోత్ రవీందర్ నాయక్, ఆడే డిగాంబార్, గంగారాం నాయక్, రాథోడ్ రాం చంధర్ మాజీ సర్పంచ్, ఆడె ప్రశురాం, జాధవ్ శ్రీకాంత్, వివిధ గ్రామాల నుండి వచ్చిన గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఉట్నూర్ ముస్లింల శాంతియుత నిరసన



ఖానాపూర్ నియోజకవర్గ జన సముద్రం న్యూస్ మార్చి 27

వక్ఫ సవరణ బిల్లు 2024 కు వ్యతిరేకంగా ఉట్నూర్ మండలంలోని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు శుక్రవారం ముస్లిం సోదరులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లును వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం వక్ఫ భూములను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడానికి ఈ చట్టం తేవడానికి చూస్తుందన్నారు. చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

ఈకార్యక్రమంలోఉట్నూరు ముస్లిం మతపెద్దలు, యువకులు పాల్గొన్నారు. అజీజ్. మజర్. మొయిన్. జుబెర్. అమర్. ఆఫరీ. సల్లవుద్దిన్. అర్షద్. సిరాజ్. కరీం తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 3న ఏజెన్సీ ప్రాంతంలోని నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి చలో కలెక్టరేట్



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ మార్చి 27

ఏజెన్సీప్రాంతంలోని నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏప్రిల్ 3న ఆదిలాబాద్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహిస్తున్నట్లు ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ జిల్లా నాయకులు జాదవ్ సోమేష్ శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైబల్ అడ్వేజర్ కమిటీ ఏర్పాటు ఉద్యోగ నియమకాలలో 100% రిజర్వేషన్ ఐటీడీ బ్యాక్ లాగ్ పోస్టులతో పాటు వివిధ డిమాండ్ పై ధర్నా నిర్వహిస్తున్నట్లు. తెలిపారు. ఈ ధర్నాలో నిరుద్యోగులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ మండల ప్రిపరేటరీ సమావేశం

యాదాద్రి భువనగిరి జిల్లా
(మార్చి. 28) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల కేంద్రంలో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ మండల ప్రిపరేటరీ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి మరియు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్.

ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ జైబాపు,జైభీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతిగ్రామానికితీసుకెళ్ళి మన రాజ్యాంగాన్ని అదేవిధంగామనజాతిపిత మహాత్మాగాంధీని బీజేపీ ప్రభుత్వం అవమనిస్తున్న తీరుని ప్రతి గ్రామ గ్రామాన తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశంతో మన ప్రియతమ నాయకులు భావి ప్రధాని రాహుల్ గాంధీ ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. మహాత్మా గాంధీ దేశం కోసం పోరాడి తీరునీ గుర్తుంచేసుకోవాలని కొనియాడారు. ఈ మధ్య కాలంలో బీజేపీ అగ్ర నాయకులు మోడీ,అమిత్ షా రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారని రాజ్యాంగాన్ని మార్చాలనే దురాలోచనను ప్రజలందరు వ్యతిరేకించారని తెలిపారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి బీసీ,ఎస్సీ,ఎస్టి అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. గాంధీ నేతృత్వంలో ఎదిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రతి గ్రామ గ్రామాన పాదయాత్ర నిర్వహించి,ఈ కార్యక్రమాన్ని తెలియపరుస్తూ దిశ నిర్దేశం చేయాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కి రుణపడి ఉంటాం



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ మార్చి 27

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం గోర్ బోలి బాషను అధికార భాష గా గుర్తించి భారత రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్ లో చేర్చాలని అసెంబ్లీ లో తీర్మానం చేయడం పట్ల గిరిజన లంబాడిలా ఐక్యవేదిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జాదవ్ వసంత్ రావు నాయక్ శుక్రవారం పత్రిక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర్మానంతో కాంగ్రెస్ పార్టీకి గిరిజనుల పట్ల వున్న చిత్తశుద్ధి మరో సారీ నిరూపితమైంది అని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఈ తీర్మానం సాధ్యమైందని, అలాగే గోర్ బోలి బాషా ను పాఠ్యపుస్తకంలో పొందుపర్చాలని కోరారు. యావత్ గిరిజనుల తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణ రావు కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతునమ్మన్నారు.

# రైతుల ఉసురు తలిగి కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం అయిపోతుంది

**-నియోజకవర్గానికి శాపంగా మారిన కాంగ్రెస్ పార్టీ అసమర్థ నియోజకవర్గ నేతల గుంపు మరియు సిట్టింగ్ ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**-మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి**



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి. 28)జనసముద్రం న్యూస్

మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ ఎఫ్ ఎస్ సి యస్ లో బ్యాంక్ ఎండి రాహుల్,సొసైటీ డైరెక్టర్ జిల్లాల పోచిరెడ్డి,మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డితో కలిసి రైతు రుణమాఫీ సమాచారాన్ని తెలుసుకున్న బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ ఎమ్మెల్యే మరియు అధికార పార్టీ నేతల అసమర్థత వల్ల శాపగ్రస్తంగా మారుతున్న మేడ్చల్ నియోజకవర్గం.నియోజకవర్గంలోని 32 వేల మంది రైతులలో కేవలం 7000 మందికి మాత్రమే రుణమాఫీ జరిగింది.మిగిలిన 25 వేల మంది రైతులు నేటికీ నిరీక్షిస్తున్నారు.ఎన్నికల్లో అబద్ధపు,బూటకపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు సిగ్గులేకుండా రుణమాఫీ పూర్తి అయిందని చెప్పుకోవడం సిగ్గుచేటు.స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి అసమర్థతకు బ్రాండ్ అంబాసిడర్ గా మారిపోయాడు.రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ పార్టీని నమ్మిన రైతులు రుణమాఫీ జరగకపోవడం వల్ల పంట రుణాల రీ షెడ్యూలు జరగక పెట్టుబడికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా కళ్ళు తెరిచి తాము చేస్తున్న అరాచక పాలన ఆపివేసి రైతాంగానికి సంపూర్ణ రుణమాఫీ చేయాలి.లేనియెడల భారతీయ జనతా పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమాలు మరియు ఆఖరికి ఆమరణ నిరాహార దీక్షకు కూడా వెనకాడము అని అన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘాలు పనిచేయాలి

**- సర్వసభ్య సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..**

**- రైతులకు వారధిగా సహకార సంఘాలు పనితీరు...**

**- రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలి..**

**- సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి...**




చిగురుమామిడి జనసముద్రం న్యూస్ మార్చి 28: సహకార సంఘాలు రైతుల సంక్షేమానికి పని చేస్తూ రైతులకు సేవలందించాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్ధవార్షికమహాసభచైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రబి సీజన్ లో రైతులు కష్టించి పండించిన వరి పంట తూకం వేయడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, గ్రామంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

అనంతరం చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రైతుల పరస్పర సహకారంతోనే సహకార సంఘం అభివృద్ధిచెందుతుందని,రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఇప్పటికే సహకారసంఘాలద్వారారైతులకుపలుసేవలుఅంది స్తున్నామని,ప్రైవేటుకు దీటుగా రైతులకు పెట్రోల్, డీజిల్అందిస్తున్నామన్నారు.రైతులకుపంటరుణాలు, విత్తనాలు,ఎరువులు,ధాన్యం విక్రయించే వరకు సంఘం ద్వారా రైతులకు సేవలందిస్తుందన్నారు. త్వరలో గోదాం నిర్మాణం ఏర్పాటుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో రైతులకు మరిన్ని సేవలందిస్తామని చైర్మన్ రమణారెడ్డి పేర్కొన్నారు.వీలైనంత త్వరలోనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని చైర్మన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు కరివేద మహేందర్ రెడ్డి,ముద్రకోల రాజయ్య,చిట్టుమల్లశ్రీనివాస్,తాళ్లపల్లితిరుపతి,పోతర వేణిశ్రీనివాస్‌యాదవ్,అందెస్వామి,కూతురురవీందర్ రెడ్డి,చాడ శ్రీధర్ రెడ్డి,డిసిఓ ఆఫీస్ సీనియర్ ఇన్స్పెక్టర్ డి వనజ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో 4 రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు మహా జన సభలో తీర్మానం



**కామేపల్లి లో జరిగిన సొసైటీ జన సభలో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం**

కామేపల్లి జనసముద్రం మండలం మార్చి 28: కామేపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో నాలుగు రబీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని శుక్రవారం సొసైటీ ఆవరణలో జరిగిన మహాజన సభ లో తీర్మానించారు. కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్ అధ్యక్షతన జరిగిన జన సభలో పలు అంశాలను చర్చించారు 10 అక్టోబర్ 2024 నుండి ఇప్పుడు వరకు సొసైటీలో ఎరువులు, విత్తనాలు ఇతర ఆదాయ, ఖర్చు వివరాలను సొసైటీ సీఈవో నాగయ్య సభలో చదివి వినిపించారు. దీనికి సభ ఆమోదం తెలిపింది. ఇటీవల కాలంలో సొసైటీలో సభ్యత్వం ఉండి చనిపోయిన వారి వారసులకు సభ్యత్వం ఇవ్వాలని నిర్ణయించారు. రైతులకు ఏ అవసరం ఉన్న సొసైటీ లో సంప్రదించాలని కోరారు. కొత్త రైతులకు సభ్యత్వం ఇచ్చి వారికి కూడా రుణాలు మంజూరు చేస్తామని సొసైటీ చైర్మన్ వీరభద్రం సభలో ప్రకటించారు. ఈ సభలో ఎస్ డి ఎల్ సి ఓ శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్లు దేవండ్ల యాదగిరి, లక్ష్మి, వెంకట నరసమ్మ, వీరయ్య, పెంట్యా, జైత్రారాం సొసైటీ సిబ్బంది జి సత్యనారాయణ, ఎం సత్యనారాయణ, వై శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణకుంట కుంటచెరువు శిఖం భూమి కబ్జాపై ప్రజాభవన్ హైదరాబాదులో పిర్యాదు




కరీంనగర్(జనసముద్రం న్యూస్): కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి పట్టణ కేంద్రంలో బ్రాహ్మణకుంట కుంట చెరువు శిఖం భూమికి ఎఫ్టిఎల్, బఫర్ జోన్ చెరువు లోపలనే హద్దులు పెట్టారు. ఇరిగేషన్ అధికారులు తప్పుడు రిపోర్టులు ఇవ్వడంతో పాటు, భూ కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి ఎన్వోసీలు ఇస్తున్న నీటిపారుల శాఖ కొత్తపల్లి డివిజన్ ఏఈ రఘురామ్, డిఈ, ఈఈ లను సస్పెండ్ చేయాలనీ, బ్రాహ్మణకుంట చెరువు శిఖం భూమికి రీ సర్వే నిర్వహించి ఎఫ్టీఎల్, బఫర్ జోన్ హద్దులు నిర్ణయించాలని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో పిర్యాదు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా బండారి శేఖర్ మాట్లాడుతూ చొప్పదండిలోని బ్రాహ్మణకుంట కుంట శిఖం భూమి యథేచ్ఛగా కబ్జాకు గురవుతుందని అనేకసార్లు రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఇచ్చిన పట్టించుకోవడం లేదనీ పైగా భూ కబ్జాదారులకు అన్ని రకాలుగా రెవిన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు అండగా ఉంటున్నారని విమర్శించారు. బ్రాహ్మణకుంట చెరువులోనే ఎఫ్టీఎల్, బఫర్ జోన్ హద్దులు నిర్ణయించటం దుర్మార్గమని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా చెరువులోనే ఎఫ్టీఎల్, బఫర్ జోన్ హద్దులు పెట్టడం లెదని కానీ చొప్పదండిలోని బ్రహ్మణికుంటకు మాత్రం చెరువులో పెట్టడం సిగ్గు చెటని విమర్శించారు. నీటిపారుదల, రెవిన్యూ అధికారులు డబ్బులకు అమ్ముడుపోయారని విమర్శించారు. బ్రాహ్మణకుంట శిఖం భూమి పక్కనే పట్టా భూమి 301ని చూపుతూ దీని పక్కనే బ్రాహ్మణకుంట చెరువు శిఖం భూమి సర్వేనెంబరు 300 లో ప్లాట్ల విక్రయాలను జరుపుతున్నారని నీటిపారుదల శాఖ ఏఈ, డిఈ, ఈఈ లకు పిర్యాదు చేసిన పట్టించుకోకుండా రియల్ ఎస్టేట్ మాఫియా చేస్తున్న కబ్జాదారులతో కుమ్మక్కై ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ చెరువు శిఖంలోనే నిర్ణయించడం సిగ్గుచేటని విమర్శించారు. దీన్నిబట్టి చూస్తే చెరువు శిఖం కబ్జా చేసిన కబ్జాదారులతో ఏఈ, డిఈ, ఈఈలు కుమ్మక్కయ్యారు. వీరు ముగ్గురు దాదాపు గత నాలుగు లేదా ఐదు సంవత్సరాల నుండి వారు చూస్తున్న ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చేస్తూ అడ్డగోలుగా ఆదాయానికి మించి డబ్బులు సంపాదించినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నీటిపారుదల శాఖ నుండి ఏఈ, డిఈ, ఈఈ లు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ రిపోర్టు ఇచ్చేముందు ప్రభుత్వ నిబంధనలు ఏవి పాటించలేదని స్పష్టంగా కనబడుతుంది. కబ్జాదారులకు రియల్ ఎస్టేట్ చేసుకునేవారికి అనుకూలంగా రిపోర్టు ఇవ్వడం జరిగింది. నీటిపారుదల శాఖ ఇచ్చిన తప్పుడు రిపోర్టులతో కబ్జాదారులు చెరువు శిఖం భూములను కబ్జా చేస్తూ రియల్ ఎస్టేట్ చేస్తున్నారు. చెరువు శిఖం భూములను కాపాడాల్సిన నీటిపారుల శాఖ ఏఈ, డిఈ, ఈఈ అధికారులే కబ్జాదారులతో కుమ్మక్కై కబ్జాలకు సహకరిస్తూ రియల్ ఎస్టేట్ చేసుకోవడానికిఅన్ని రకాల సహకారాలు చేస్తున్నారు. వీరి పైన విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ చేసి తక్షణమే సస్పెండ్ చేయాలని కోరుతున్నాము. చెరువుశిఖం భూమి 3 ఎకరాలు కబ్జాకు గురయింది. దీని వెనక దాదాపు 11 కోట్ల రూపాయలు చేతులు మారినట్లుగా తెలుస్తున్నది. ఏఈ, డీఈ, ఈఈపై ఎంక్వైరీ చేసి చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ లోని ప్రజాభవన్లో పిర్యాదు చేశాను.

చొప్పదండి పట్టణంలోని బ్రాహ్మణకుంట కుంట శిఖం భూమికి రీ సర్వే నిర్వహించి కుంట శిఖానికి హద్దులు నిర్ణయించి, ఎఫ్ టి ఎల్, బఫర్ హద్దులు నిర్ణయించాలని, చెరువు శిఖం భూముల ఎవరైనా నిర్మాణాలు చేస్తే నిర్మాణాలను కూల్చివేయాలని, చెరువు కబ్జాదారుల నుండి కాపాడాలని డిమాండ్ చేస్తున్నాము.

# కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



చొప్పదండి(జనసముద్రం న్యూస్): చొప్పదండి కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో చొప్పదండి మండలంలోని 81 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు అందచేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ నవీన్ కుమార్, రెవెన్యూ అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్య క్షేత్రం భద్రాద్రి రామాలయంఅభివృద్ధిలో ఇళ్ళు కోల్పోయిన వారికి చెక్కులు అందిస్తున్న భద్రాచలం ఆర్డీవో.



జనసముద్రం మార్చి 28 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

దివ్యక్షేత్రంభద్రాచలం రామాలయం అభివృద్ధిలో భాగంగా రామాలయం సమీపంలో ఉన్న ఇండ్ల యజమానులు తమ ఇండ్లను కోల్పోవడం జరుగుతుంది. దీనిలో భాగంగా గృహ యజమానుల కోర్కె మేరకు ప్రభుత్వం అందిస్తున్న గృహ నిర్వాసితులకు అధిక మొత్తంలో సొమ్ములు చెల్లిస్తూ ఆ సొమ్ములు చెక్కుల రూపంలో గృహనిర్వాసితులకు భద్రాచలం ఆర్డీవో ద్వారా గృహ నిర్వాసితులకు అందజేయడం జరిగింది.

గృహాలు కోల్పోయిన వారికి సొమ్ములతోపాటు ఇండ్ల స్థలాలు కూడా కేటాయిస్తున్నట్లుగా తెలియ వస్తోంది.

# రిటైర్ ఉద్యోగస్తుల భవనానికి ఇన్వర్టర్ బహుకరణ




జనసముద్రం న్యూస్ మార్చి 29 హుజూర్నగర్ నియోజకవర్గం : హుజూర్నగర్ రిటైర్ ఉద్యోగస్తుల కార్యాలయంలో రాధా దుర్గ మూర్తి వారి ఆధ్వర్యంలో ఇన్వెర్టర్ బహుమతిగా 22 వేల 22 రూపాయలు రిటైర్మెంట్ ఉద్యోగస్తులకు ఉచితంగా ఇన్వర్టర్ బహుమతిగా అందజేసినారు ఈ సందర్భంగా రాధా దుర్గ మూర్తి మాట్లాడుతూ అనేక సామాజిక కార్యక్రమంలో పాల్గొంటూ ఉండటం గర్వకారణం అన్నారు ఈ దంపతులకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించిన

ఈ కార్యక్రమంలో పాల్గొన్నారునేడింజర్ల సంఘం అధ్యక్షుడు పూర్ణచంద్రారెడ్డి వీరారెడ్డి చంద్ర శేఖర్ మూర్తి సార్ దేవదానం చెన్న సోమయ్య విజయ మేరీ తదితరులు పాల్గొన్నారు

# వయవృద్ధుల సంక్షేమ సంఘ ఆశ్రయ భవన ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకి ఆహ్వానం



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.28)జనసముద్రం న్యూస్ : బీబీనగర్ మండల కేంద్రంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘ ఆశ్రయ భవనము ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆహ్వానించిన వయోవృద్ధుల సంక్షేమ సంఘ సభ్యులు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్,సెక్రెటరీ లింగారెడ్డి,ఎర్రం మనోహర్,బండారు ఆగమయ్య గౌడ్ ఉపాధ్యక్షులు పాల్గొనడం జరిగింది.



# సిసి రోడ్ మధ్యలో గుంత - వాహనదారులకు చింత

- మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి
- జిట్ట కుమార్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు



చొప్పదండి(జనసముద్రం న్యూస్): చొప్పదండి మున్సిపాలిటీలో ప్రమాదాలు జరిగితే హడావుడిగా స్పందిస్తూ నిబంధన గుర్తు చేసుకునే అధికారులు వాటి నివారణకు ముందు మాత్రం పట్టనట్టుగా వ్యవహరిస్తారు.

ప్రమాదం అని అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోకుండా తమ బాధ్యతలను విస్మరిస్తారని జిట్ట కుమార్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు అన్నారు. చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో గల మహమ్మద్ రఫీ (బ్యాండ్), శ్రీగాద గట్టయ్య ఇంటిదగ్గరపెద్దగుంత ఏర్పడి ప్రమాదంగా మారింది. అంతే కాకుండా ఆ గుంతలో నామమాత్రంగా మట్టితో నింపడం, రాత్రిలో ప్రయాణించే వాహన దారులకు మూల మలుపు దగ్గర ఉన్న గుంత కనబడకుండాఉండడంతోప్రమాదాలుజరుగుతున్నాయి. రోడ్డుపై ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో గుంత దగ్గరకు వచ్చేవరకు వాహనదారులు ప్రమాదానికి గురైతున్నారు అని, మున్సిపల్ వారు వెంటనే స్పందించి రానున్న కాలంలో ఇలాంటి సమస్య మళ్లీ ఏర్పడకుండా తగు చర్యలు తీసుకోగలరని స్తానిక వార్డు ప్రజలు కోరుతున్నారు.







# అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ జన్మదిన వేడుకలు



జనసముద్ర న్యూస్ జైపూర్ మార్చి 28: ఉత్తర తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అంజనిపుత్ర రియల్ ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ జన్మదిన వేడుకలు శుక్రవారం రోజున మంచిర్యాలలో ఘనంగా సంస్థ ఉద్యోగులు, స్నేహితులు శ్రేయోభిలాషుల మధ్య నిర్వహించారు, అంజనిపుత్ర రియల్ ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తనకు నచ్చిన రంగం ఎంచుకొని ఆ రంగంలో నాకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకోవాలని, మనిషి ఎంత కష్టపడితే అంత ఉన్నత స్థానానికి వెళ్లగలడని అన్నారు, అంజనిపుత్ర రియల్ ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మంచిర్యాల జిల్లా జర్నలిస్టులు సిరిపురం మధుకర్, మహమ్మద్ నజీర్, అంజనిపుత్ర ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ జీవితంలో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు

# ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా హాజరైన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

## తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటుంది ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి(జనసముద్రం న్యూస్): చొప్పదండి మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు పవిత్ర మాసమైన రంజాన్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవడమే కాకుండా కఠిన ఉపవాస దీక్షలను పాటించడం గొప్ప విషయమన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో హిందూ ముస్లిం కుటుంబాలు సోదర భావంతో కలిసిమెలిసి ఒకే కుటుంబ సభ్యుల్లా ఉంటారని, ఇటువంటి మంచి పరిణామం దేశ సమైక్యతకు అద్దం పడుతోందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడు కుంటుదన్నారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో స్వచ్ఛపక్వాడా కార్యక్రమం






జనసముద్రం న్యూస్ మార్చి 28: డిండి : నల్లగొండ జిల్లాడిండి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో శుక్రవారం పీఎం (ఎస్ హెచ్ ఆర్ ఐ)లో భాగంగా శుక్రవారం స్వచ్ఛపక్వాడ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఉన్న చెత్త ను తొలగించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించి సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్‌శ్యామ్,ఉపాధ్యాయులు విజయ్‌కుమార్,శ్రీలతసుశీల,రమా,వెంకటేశ్వర్లు,కోదండ రామరావు,జగన్నాథం,చెన్నయ్య,సోమయ్య,బాలకృష్ణ,రవి, విజయ్,శ్రీలత, జ్యోతి,విద్యార్థులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం వాటర్ ఫ్రిడ్జ్ ఏర్పాటు





జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చి 28: మంచిర్యాల రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన వాటర్ ఫ్రిడ్జ్ ను శుక్రవారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించారు , మంచిర్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి గూడూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, రెవెన్యూ కార్యాలయానికి దూర ప్రాంతాల నుండి ప్రజలు రావడం జరుగుతుందని ప్రజల సౌకర్యార్థం వాటర్ ఫ్రిడ్జ్ ఏర్పాటు చేయడం జరిగింది అని, ఫ్రిడ్జ్ ఏర్పాటు చేయడానికి సహకరించిన ఆలయ ఫౌండేషన్‌సమన్వయకర్త నరహరి (ఐఏఎస్) మధ్యప్రదేశ్, వారి మిత్రబృందం, నక్షత్ర ఇన్ఫ్రా హైట్స్ సంస్థ చైర్మన్ కంపాటి అనిల్, చిర్ర రాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు

## గోలి పింగల్ రెడ్డికి ఆహ్వానం



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి. 28) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ శ్రీ శ్రీ శ్రీ హనుమత్ సహిత శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డిని ఆహ్వానించి ఆలయ జ్ఞాపకనుఅందజేసినఆలయచైర్మన్‌బాల్ రాజ్,కొండమడుగు గ్రామ పెద్దలు రంగా గోపాల్ గౌడ్,జంగయ్య గౌడ్,జల్లి అంజయ్య మొదలగువారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పల్లి మాజీ ఎంపీటీసీ గూడూరు మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram